అసెంబ్లీస్ ఆఫ్ ది లివింగ్ యెలోహిమ్...

# యేషువ మెస్సీయ కాదా?

- బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ

# యషువ మెస్సీయ కాదా

--- కిలికియాలోని తార్సువాడును బెన్యామీను గోత్రీకుడైన సౌలు అనే యూదుడు: **యషువ యే మెస్సీయ** అని బోధించుచూ యూదయలో కాపురమున్న యూదులను కలవరపరచెను.....అ॥కార్య 9:20-22

--- అలెక్సంద్రియవాడైన అపొల్లో అను ఒక యూదుడు **యషువ యే మెస్సీయ** అని లేఖనము ద్వారా (తోరానుండి) అతడు దుష్టాంతపరచి, యూదుల వాదమును బహిరంగముగాను గట్టిగాను ఖండించుచూ వచ్చెను.....అ॥కార్య 18:24-28

--- థెస్సలోనిక ప్రాంతంలో సౌలు యూదుల సమాజమందిరములో (సునగోగులో) ఉన్న యూదులకు **యషువ యే మెస్సీయ** అని లేఖనములలోనుండి (తోరానుండి) దుష్టాంతములనెత్తి విప్పి చెప్పుచూ మూడు విశ్రాంతిదినములు (సబ్బాతు) తర్కించుచుండెను. వారిలో అనేక మంది **యషువ యే మెస్సీయ** అని నమ్మి సౌలును, సీలను వెంబడించినట్లు అ॥కార్య 17:1-4 ఋజువుపర్చుచున్నది.

--- బెరయ ప్రాంతంలో కూడా అదే జరిగింది. లేఖనములు (తోరా) పరిశీలించి అనేకులు వారిని నమ్మారు.....అ॥కార్య 17:10-12. కొరింథు పట్టణంలో కూడా **యషువ యే మెస్సీయ** అని బోధించగా చాలామంది నమ్మి ఒప్పింపబడిరి.....అ॥కార్య 18:1-5

--- సౌలు **యషువ యే మెస్సీయ** అని యూదులకు ధృఢముగా సాక్ష్యమిచ్చుచుండెను.....అ॥కార్య 18:5

--- అపోస్తలుడైన సౌలు మోషే ధర్మశాస్త్రములో నుండియు ప్రవక్తలలోనుండియు సంగతులెత్తి **యషువ**ను గూర్చి వివరముగా బోధించుచూ వారిని ఒప్పించుచుండెను.....అ॥కార్య 28:23 అ॥కార్య 26:20,23

--- అపొస్తలుడైన సౌలు యషువను మెస్సీయగా నమ్మక ముందు అనేకమంది ధర్మశాస్త్రమును మంచిగా ఎరిగిన యూదులు **యషువను మెస్సీయ**గా నమ్మి వారి సమాజమందిరములలో (సునగోగులలో) ఆ విశ్వాసమును లోబడిరి.....అ॥కార్య 22:19, 21:20, 26:11

--- యెషయా గ్రంథంలో లేఖనము తీసుకొని సువార్తికుడైన ఫిలిప్పు నపుంసకునికి **యషువ**ను గూర్చిన సువార్త ప్రకటించాడు..అ॥కార్య 8:26-40

--- అపొస్తులుడైన యోహాను **యషువ ఎలోహీం కుమారుడైన మెస్సీయ** అని నమ్మునట్లును ఆయన నామమునందు జీవం పొందునట్లును యోహాను సువార్తను వ్రాసెను.....యోహాను 21:31

--- **యషువ మెస్సీయా కాదని చెప్పువాడు అబద్ధికుడని** 1యోహాను 2:22లో యూదుడైన యోహాను వ్రాయుచున్నాడు.....యోహాను 20:31

--- యషువ మెస్సీయా కాదని బోధించు బోధ మునుకోలలకు ఎదురుతన్నడం లాంటిదని మెస్సీయ మాట్లాడుచున్నాడు.....అ॥కార్య 26:14

--- మొదటి శతాబ్దకాలంలో అనేకమంది తోరాను నమ్మిన యూదులు యషువను మెస్సీయగా అంగీకరించి వారి పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మం పొంది మంచిగా జీవించాలి.....లూకా 7:29, అ॥కార్య 2:37-42

--- యషువ యూదుడు, అపొస్తులంతా యూదులు గనుక వీరికి లేఖనములు (తోరా) చాలా బాగుగా తెలుసు, యషువ $3^{1/2}$ సం॥లు పరిచర్య చేయుచున్న సమయంలో ఆయన లేఖనములలోని (తోరాలోని) విషయములే బోధించాడు, యషువ ధర్మశాస్త్రములో (తోరాలో) మోషేయు, ప్రవక్తల ద్వారా వ్రాయబడినవాడు.....యోహాను 1:45

--- ఆయన పంద్రెండవ సంవత్సరమున యావె ఆలయంలో బోధకుల మధ్య కూర్చుని మాట్లాడుచుండగా ఆయన ప్రశ్నలకు ప్రత్యుత్తరములకు విస్మయమొందిరి.....లూకా 2:42,46,47

**యషువ జననమే ఒక గొప్ప ఆశ్చర్యము**

- యూదురాలైన ఎలిసబెత్ పరిశుద్ధాత్మతో ప్రవచించింది.....లూకా 1:41-55
- యూదుడైన జెకర్యా యోహానుని గూర్చి ప్రవచించాడు.....లూకా 1:67-80
- యషువ విషయమై గొర్రెల కాపరులు ఆశ్చర్యపడ్డారు - యూదుడైన సుమెయోను యషువను చూడకమునుపే ప్రవచించాడు.
- యూదురాలైన అన్న అను ప్రవక్తి ఆయనను గూర్చి మాట్లాడినది.....లూకా 2:36-38
- యూదుడైన బాప్తిస్మమిచ్చు యోహాను నేను యషువను కాను అంటూనే ఆయన చెప్పులు వారును విప్పుటకు కూడా యోగ్యుడను కాను అని సాక్ష్యం యిచ్చాడు.....లూకా 3:15-17
- సాతాను యషువను చూడగానే ఎలోహీం కుమారుడా! అంటూ సంభోదించింది.....లూకా 4:3,9
- యూదుల సమాజమందిరములలో బోధిస్తున్నప్పుడు ప్రజలు ఎంతో ఆనందించారు.....లూకా 4:16-22
- ఆఖరికి దయ్యములు సహితం యషువను మెస్సీయగా గుర్తించి మౌనం వహించాయి.....లూకా 4:41

యషువను మెస్సీయగా అంగీకరించకపోవడానికి గల కారణం ఆత్మీయ అంధత్వం మాత్రమే అ॥కార్య 9:18, 2కొరింథీ 4:4 ఒకానొకనాడు సౌలు కళ్ళు పొరలు కప్పి యషువను మెస్సీయగా అంగీకరించలేకపోయాడు, అటులనే అనేకమంది యూదులు మూర్ఖుల్లా ప్రవర్తించారు. లేఖనములు (తోరా) వాళ్ళ దగ్గర ఉన్నప్పటికి మెస్సీయను కనుగొనలేకపోయారు.

ఒకసారి యూదులు యషువ చుట్టూ పోగై - ఎంతకాలం మమ్మును సందేహ పెడతావు? నీవు మెస్సీయవైతే మాతో స్పష్టంగా చెప్పుమని అడిగారు. నేను చెప్పాను కాని మీరు నమ్మరు అని యషువ జావాబు చెప్పారు. యోహాను 10:24-26 సందేహంలో ఉన్న యూదులకు యషువ ఒకపెద్ద అభ్యంతరపు బండ అయ్యారు.

- ఇశ్రాయేలుకు బోధకుడును, యూదుల అధికారియునైన నికోదేమను పరిసయ్యుడు రాత్రివేళ యషువ వద్దకు వచ్చి కొన్ని విషయాలు అడిగి తెలుసుకున్నాడు.....(యోహాను 3:1-2)
- ధర్మశాస్త్రమందు సరియైన అవగాహన లేని రోగులు మెస్సీయ ఎక్కడ నుండి వస్తాడు? అంటూ లేఖనములు (తోరా) తిరగేస్తూ ఉండేవారు. వారు ముందుగా ఉన్న మెస్సీయను అంగీకరించలేకపోయారు.....యోహాను 7:41,42
- యషువను మెస్సీయగా అంగీకరిస్తే వారిని యూదులు సమాజమందిరములలో నుండి వెలివేయుదమని నిర్ణయించారు. అయినా అనేకమంది రహస్యముగా మెస్సీయను అంగీకరించారు.....యోహాను 9:22-34, 12:42

- యూదులలో ఎవరైన యషువను మెస్సీయగా అంగీకరిస్తే కొన్ని కొన్ని శ్రమలకు గురిచేసేవారు. గనుకనే అనేకమంది యషువను మెస్సీయగా నమ్మినప్పటికి బహిరంగంగా ఒప్పుకోలేకపోయారు.......................................................యోహాను 11:45, 12:42, 43, 7:12.
- ఎన్నో సూచకక్రియలు యషువ చేసినప్పటికి ఆయనను కొంతమంది నమ్మలేకపోయారు...................................................యోహాను 12:37
- యషువ వివాదాస్పదమైన వ్యక్తిగా లేఖనములు ఎరుగని యూదులకు కనబడ్డాడు.......................యోహాను 6:41, 42, 7:15, 25-27
- యషువ బోధకు ధర్మశాస్త్రమును సరిగా ఎరుగని యూదులు కలవరపడేవారు..................................................యోహాను 6:52
- యషువను మెస్సీయగా అంగీకరించలేక యూదులు చాలా అభ్యంతరములు పడేవారు. ఆయన జననం దగ్గరనుండి ఆయన మరణ పునరుద్ధాన దినముల వరకు ధర్మశాస్త్రములో రాయబడి ఉన్నను ఆ లేఖనములను వారు అంగీకరించలేక ఒక ప్రవక్తగా మాత్రమే ఆయనను చిత్రించి వదిలేయాలని చూసారు. కానీ అనేకమంది ప్రజలు ఆయనను మెస్సీయగా అంగీకరిస్తుంటే ధర్మశాస్త్రము ఎరుగని యూదులు యషువను కించపరచాలనే ఆయనను :
  1. యావెదూషణ చేస్తున్నాడని ................................................................................ మత్తయి 9:3
  2. పాపులతో కలిసి భోజనం చేస్తున్నాడని ................................................................ మత్తయి 9:11
  3. దెయ్యముల అధిపతి వలన దెయ్యాలను వెళ్ళగొడుతున్నాడని.................................................. మత్తయి 9:34, 12:24
  4. తిండిబోతు, మద్యపాని, సుంకరులకు, పాపులకు స్నేహితుడని.................................................. మత్తయి 11:19
  5. విశ్రాంతి దినము ఆచరించడం లేదని ................................................................... యోహాను 9:16
  6. విశ్రాంతి దినమున వెన్నెలు త్రుంచడం తప్పు అని ........................................................ మత్తయి 12:2
  7. ఇతడు వండ్రంగివాని కొడుకు, ఇతని తల్లి మరియ అని ...................................................... మత్తయి 13:55
  8. వీడు ఎక్కడ నుండి వచ్చాడో మాకు తెలియదని ............................................................ యోహాను 9:29
  9. బాప్తిస్మమిచ్చు యోహాను, లేక ఏలీయా, లేక యిర్మీయా, లేక ఒక ప్రవక్త అని.................................. మత్తయి 16:14
  10. గలిలయలోని నజరేతువాడగు ప్రవక్త అయిన యషువ అని.......................................................... మత్తయి 21:11
  11. యావె దూషణ చేస్తున్నాడు సాక్ష్యులతో పని ఏమిటని........................................................ మత్తయి 26:65
  12. వంచకుడని.............................................................................................. మత్తయి 27:63
  13. అక్రమకారులలో ఒకడని.................................................................................. లూకా 22:37
  14. సమరయుడని దెయ్యము పట్టిన వాడని ...................................................................... యోహాను 8:48
  15. మతిచలించియున్నవాడని................................................................................. మార్కు 3:21
  16. చేతులు కడుగుకోకుండా భోజనం చేస్తున్నాడని.............................................................. మత్తయి 15:2
  17. కైసరుకి పన్ను ఇయ్యవద్దన్నడని ........................................................................ లూకా 28:2

మొదలగు నీచాతినీచమైన నిందలు యషువ పై వేసి, వారు యషువను అంగీకరించకపోగ అంగీకరించువారికి అభ్యంతరపు బండలుగా ధర్మశాస్త్రము నెరుగని యూదులు ప్రవర్తించారు. ఇదే అనుమాన సమయంలో సాతాను యూదుల మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగచేశాడు. అందుకే వాళ్ళు యషువను మెస్సీయగా చూడలేకపోయారు, అంగీకరించలేకపోయారు.........................................(అ॥కార్య 28:23-27, 1కొరింథీ 2:7-10). యషువ కేవలం ప్రవక్త మాత్రమే అని బోధించువారు లేఖనములను సరిగా యెరుగని వారు. అది పరిపూర్ణ జ్ఞానంగాని, సర్వసత్యముగాని కాదు. ధర్మశాస్త్రము నెరుగని యూదులు లేఖనములను గాని, (తోరాను), ఎలోహీం శక్తిని గాని యెరుగక పొరపడుచున్నవారే................(మత్తయి 22:29).

- యషువ ప్రవక్తకన్నా గొప్పవాడు .............................................................................. మత్తయి 11:7-9
- యషువ యావె ఆలయం కన్నా గొప్పవాడు ....................................................................... మత్తయి 12:4-6
- యషువ యోనా కన్నా గొప్పవాడు ............................................................................. మత్తయి 12:41
- యషువ సొలోమోను కన్నా గొప్పవాడు ......................................................................... మత్తయి 12:42
- యషువ అందరికన్నా గొప్పవాడు .............................................................................. యోహాను 2:24,25
- యషువ బోధకులకన్నా గొప్పవాడు ............................................................................. మార్కు 10:17
- యషువ నామము కూడా చాలా గొప్పది .......................................................................... అ॥కార్య 4:12

యషువ కేవలం ప్రవక్త లేక ప్రవక్తలాంటివాడు అనే బోధ, ధర్మశాస్త్రము ఎరుగని యూదుల బోధ. అది ఆది అపోస్తులల కాలంలో మెస్సీయాను ఎరుగకుండ కళ్ళకు సాతాను పొరలు కప్పబడిన యూదుల బోధ. అదే బోధలో సౌలు చాలాకాలం గ్రుడ్డివాడై సత్యము ఎరుగక మెస్సీయను నమ్మినవారిని బాధించాడు, గనుక ఇలాంటి తప్పుడు బోధ ఎవరు బోధిస్తూ ఉంటారో వారు యషువను ఎరిగిన వారిని బాధపెడుతూ ఉంటారు. అది ఆ బోధ యొక్క నైజం. అనుమానం(సందేహం) అనేది చాలా భయంకరమైన జబ్బు. అది సోకగానే సంసారం నాశనం అయిపోయినట్లే. అదే విధంగా ధర్మశాస్త్రం నెరుగని యూదులు యషువ విషయమై సందేహంతో ఎంతకాలం మమ్మును సందేహపెడతావు నీవు "మెస్సీయ" వైతే మాతో స్పష్టముగా చెప్పు అని అడిగారు. చదవండి లూకా 22:67,68, యోహాను 10:24,25.

లేఖనములనే నమ్మని వీరు (మార్కు 12:24) ఆఖరికి మోషే రాసిన వాటిని నమ్మని వీరు (యోహాను 5:45, 46) లేఖనములను తిరగేస్తే (యోహాను 5:39,40) సరిపోతుందా? అబ్రాహాము మా తండ్రి అని, మోషే మాకు ధర్మశాస్త్రము (తోరా) యిచ్చిన ప్రవక్త అని, స్వనీతి ప్రదర్శిస్తున్నారే కాని, మెస్సీయను నమ్మలేకపోయారు. సమరయ స్త్రీకి ఉన్న జ్ఞానం కూడా యూదుల ప్రధాన యాజకులకు, శాస్త్రులకు పరిసయ్యులకు లేదు. చూడండి సమరయ స్త్రీ యషువను మెస్సీయగా ఎలా గుర్తించిందో?

- యషువను మొదటిలో "యూదుడైన నీవు (యోహాను 4:9) అని సంబోధించింది" తరువాత, అయ్యా (11వ వచనం) అంది. ఆ తరువాత అయ్యా నీవు ప్రవక్తవు (19వ వచనం) అంది: ఆఖరిగా మెస్సీయాగా (25,26,29వ వచనాలలో) గుర్తించింది. మరి ధర్మశాస్త్రము ఎరిగిన(తోరా నెరిగిన) ప్రధానయాజకులు, శాస్త్రులు, పరిసయ్యులు సమరయ స్త్రీ వలె ఎందుకు గుర్తించలేకపోయారు? అందుకే యషువ మత్తయి 21:31లో అలా అన్నాడు.

- అంద్రెయ మేము మెస్సీయను కనుగొంటిమి అని చెప్పాడు.........................................................................యోహాను 1:41
- ఫిలిప్పు ధర్మశాస్త్రములో మోషేయు, ప్రవక్తలును ఎవరిని గూర్చి వ్రాసిరో ఆయనను కనుగొంటిమి అని అన్నాడు............యోహాను 1:45
- నేనే ప్రవక్తను అన్న యషువ, నేను ప్రవక్త కన్న గొప్పవాడిని అని కూడా అన్నారు. అంతేకాదు నేనే మెస్సీయను(యోహాను 4:26) అని కూడా అన్నాడు, మరి ఈ కలియుగ యూదులు ఈ మాటను ఎందుకు నమ్మరు? యషువ ప్రవక్త అంటే నమ్ముతారా? తండ్రి(యోహాను 14:7-9) అంటే నమ్మరా? అంత గ్రుడ్డితనం ఆవరించిందా?
- దెయ్యములు యషువను మెస్సీయగా గుర్తించినవి. చదవండి లూకా 4:41; దెయ్యముల ఉనికి ముందా? యూదుల ఉనికి ముందా? దెయ్యములకున్న విచక్షణ జ్ఞానం కూడా ధర్మశాస్త్రం ఎరిగిన ప్రధాన యాజకులకు, శాస్త్రులకు, పరిసయ్యులకు లేదా? చదవండి ఈ వాక్యం ..................................................................................................................................అ॥కార్య 19:16.
- ధర్మశాస్త్రం ప్రకారం ప్రధాన యాజకుడుగాని, యాజకులుగాని, వస్త్రములు చింపుకొనవచ్చునా? మత్తయి 27:65, లేవీ 10:6 చదవండి. యషువ మాటకు ప్రధాన యాజకుడు వస్త్రములను ఎందుకు చింపుకున్నారు?
- ధర్మశాస్త్రం ప్రకారం యషువను చంపడానికి అబద్ధ సాక్ష్యములను పెట్టవచ్చా?..........................మత్తయి 26:59, ద్వితీ 19:16,20 ఈలాంటి తప్పుడు పనులు చేసేటప్పుడు అబ్రాహాము, మోషే ధర్మశాస్త్రము ప్రవక్తల వచనాలు గుర్తుకురావా?
- కేఫా యషువను మెస్సీయ గా గుర్తించాడు మత్తయి 16:13-20. ప్రవక్తలలో ఒకడు (మత్తయి 16:14) అనువాడు ధర్మశాస్త్రము - ప్రవక్తల వచనములు సరిగా ఎరుగని వాడే, సంపూర్ణ జ్ఞాని కాదు, సత్య సంబంధికుడు కూడా కాదు.
- తార్సు పట్టణస్తుడు బెన్యామీను గోత్రికుడైన సౌలు యషువను మెస్సీయగా అంగీకరించాడు. అ॥కార్య 9:1,18. అంతేకాదు అదోనై (ప్రభువా) నీవు ఎవడవు(5వ వచనం) అని అడిగాడు. యూదులకు అదోనై (ప్రభువు) ఒక్కడే; ధర్మశాస్త్రము పారాయణము చేయుచున్న రోజుల్లోకాని, ఎప్పుడు అదోనై యొక్క దర్శనం చూడని సౌలు యషువను యావెగా అంగీకరించాడు. యషువయే అని గ్రహించాడు. సౌలు పితరుల ఎలోహీంయైన యావెయే యషువ అని గ్రహించి ఆ ఎలోహీంనే సేవించుచున్నానన్నాడు. అ॥కార్య 24:15, అందుకే ధర్మశాస్త్రంలోని లోతైన విషయములను ప్రజలకు తెలియకుండా యషువను మెస్సీయగా నమ్మనివ్వని యూదుల రబ్బీలందరికీ యషువయే మెస్సీయ అని సౌలు బోధించాడు. (అ॥కార్య 9:19-22, 17:3, 18:5) సౌలు అదోనైని (ప్రభువును) చూసాడు. అ॥కార్య 9:27; మనకి యావె ఒక ప్రభువు, యషువ రెండవ ప్రభువు అని లేఖనములు చెప్పటలేదు. అదోనై ఎహాద్ అంటే ప్రభువు ఒక్కడే అని లేఖనములు ఖండితముగా బోధిస్తున్నవి. ఇదే విషయాన్ని అపోస్తలుడైన సౌలు ఎఫెసీ 4:5లో దృవపరుస్తున్నాడు. 1కొరింథీ 8:6 కూడా చదవండి. ఇద్దరు దేవుళ్ళు, ముగ్గురు దేవుళ్ళు లేక ఇద్దరు ప్రభువులు ( పెద్ద ప్రభువు - చిన్న ప్రభువు) లేక ముగ్గురు ప్రభువులు అను బోధ అన్యసాంప్రదాయం నుండి ధర్మశాస్త్రము నెరుగనివారు చేయుబోధ. గనుక కీర్తనలు 110:1కి సరియైన సమాధానం మత్తయి 22:41-46 చదివితే అర్థం అవుతుంది. యషువ ప్రశ్నకు పరిసయ్యులు నోరు ఎత్తలేదు. ఈయన మెస్సీయ కాడా? అనే సందేహం అనేకమంది యూదయ విశ్వాసులకి కలిగింది. ..........................................................................................యోహాను 7:25-27, 31,41, 10:24-25, 12:10,42,44.
- నీవు మెస్సీయవా? అని ప్రధానయాజకులు అడిగినప్పుడు యషువ అవును నేను మెస్సీయనే (లూకా 26:63) అవును నేను యూదుల రాజునే (లూకా 27:11) అని ఖండితంగా చెప్పాడు.
- దయ్యములకు ఆయన మెస్సీయ అని తెలిసినా (లూకా 4:4) ఆయన శిష్యులకు మెస్సీయ అని తెలిసినా (లూకా 9:20-22) ఎవరికీ చెప్పవద్దని చెప్పిన యషువ, ప్రధాన యాజకుల, శాస్త్రుల సభలో నేనే మెస్సీయను అని ఖండితంగా చెప్పాడు. లూకా 22:67-69, మార్కు 14:61, మత్తయి 26:63,
- ప్రధానయాజకుడు కేవలం తన పదవి కొరకు మెస్సీయను చంపడాన్కి ఆలోచన చెప్పాడు. ఇలాంటి తప్పుడు ఆలోచనలు ఒక ప్రధానయాజకుడు చేయవచ్చునా లేక చెప్పవచ్చునా?.............................................................................(యోహాను 11:49-53, 18:14)

ప్రియ పాఠకులారా! మొదటి శతాబ్దంలో యషువ $33^{1/2}$ సం॥లు ఈ లోకంలో శరీరధారిగా ఉన్న రోజుల్లోనే ఆయనను హతమార్చేవరకూ ఎన్నో గూడుపుఠాణిలు జరిగాయి. ప్రతీ తరములోను అంతే. ఇది నీతిహీనులకు నీతిమంతులకు జరిగే పోరాటం. గనుక చాలా జాగ్రత్తగా లేఖనములను పరిశోధించాలి.

ఈ మధ్యకాలంలో చాలామంది సున్నతి పొందాలని బోధలు చేస్తున్నారు. అన్యజనులకు సున్నతి అవసరం లేదని క్రొత్త నిబంధన చాలా ఖండితంగా బోధిస్తుంది. దానిని తట్టుకోలేక క్రొత్త నిబంధనలో తప్పులున్నాయి అంటూ ట్రెండ్ మారుస్తున్నారు. గట్టిగా అడిగి వాటిని ఋజువుపర్చమంటే ఋజువుపర్చలేక క్రొత్తనిబంధనే నమ్మశక్యం కాదు అని కొట్టి పారవేయడాన్కి సాహసం చేస్తున్నారు. పదివేల రూపాయలు ఇస్తామని ప్రకటించినా, ఎవరూ ఇంతవరకూ రాలేదు.

ఏలూరులో ఒక సున్నతి సంబంధి యషువ మెస్సీయ, బాప్తీస్మమిచ్చు యోహాను, అపోస్తలుడైన సౌలు సున్నతి పొందారు. వాళ్ళమాదిరిని జీవిస్తున్న మీరు ఎందుకు పొందరు? అని అడిగాడు. అన్యజనులకు సున్నతి అవసరం లేదని (అ॥కార్య 15వ అధ్యాయం) క్రొత్త నిబంధన ఖండితంగా చెప్తుంది అన్నాను. యషువ మెస్సీయ చేయించుకున్నాడు, సౌలు చేయించుకున్నాడు గదా? అని మరలా రెట్టించడం మొదలెట్టాడు. నీవు యషువ మెస్సీయ, సౌలు మాదిరినే అనుసరించి సున్నతి చేయించుకున్నావా? అని అడిగాను. అవును అన్నాడు. మరి వారిద్దరూ పెళ్లిచేసుకోలేదు, నీవెందుకు చేసుకున్నావు? అని అడిగితే; పెళ్లి వ్యక్తిగతం అన్నాడు. అలాగే సున్నతి, ఉపవాసం, ప్రార్థన మొ॥నవి వ్యక్తిగత విషయాలు. సున్నతి నీకు యిష్టమైనది చేయించుకున్నావు. మంచిది, అందరూ చేయించుకోవాలి అనే రూలు లేదు అన్నాను. వెళ్ళిపోయాడు, వెళ్ళిపోయి చెడు చెప్పడం ప్రారంభించాడు. కనిపిస్తే షలోం బ్రదర్ అంటాడు.

ఇంకొక సున్నతి సంబంధి అయితే, సౌలు ఎవడు? సున్నతి పొందవద్దు అని చెప్పడాన్కి అపోస్తలులు ఎవరు? తోరాని ధిక్కరించి మాట్లాడడానికి వాళ్ళు ఎవరు? అంటూ లెగిసాడు. తోరా (ధర్మశాస్త్రం)లో ఏముందో అదే నేను నమ్ముతాను అన్నాడు. అప్పుడు నేనడిగాను, మోషే ఎవడు? అని. ఆయన ఎలోహీం సేవకుడు అన్నాడు. ఏ కాలానికి అని అడిగాను. అన్ని కాలాలకు అన్నాడు. కాదు అన్నాను. ఇశ్రాయేలీయులు బానిసత్వంలో బ్రతుకుతున్న రోజుల్లో మోషేని పరమతండ్రి వాడుకున్నాడు. తర్వాత యెహోషువ, న్యాయాధిపతులు, రక్షకులు, రాజులు, యాజకులు, ప్రవక్తలు మొ॥లగు వారి ద్వారా నడిపించిన తండ్రి యషువ కాలంలో యషువ ద్వారా (హెబ్రీ 1:1,2) తరువాత అపోస్తలుల ద్వారా తన సమాజమును

నడిపిస్తున్నాడు. కాలం ఎరుగకుండా, పరమతండ్రి రక్షణ ప్రణాళిక ఎరుగకుండా మాట్లాడవద్దు అన్నాను. సున్నతి బాప్తిస్మమునకు సాదృశ్యం, ముంగుర్తు అన్నాడు. కాదు తప్పు అని నేనన్నాను.

1) యషువ 8వ రోజున సున్నతి పొంది, బాప్తిస్మం 30 సం॥ తర్వాత పొందాడు.

2) సౌలు 8వ రోజున సున్నతి పొంది, బాప్తిస్మం అననీయ ద్వారా పొందాడు.

గనుక సున్నతికీ – బాప్తిస్మానికి సంబంధంలేదన్నాను.

ఇంకోరకం సున్నతి బోధకుడు ఉన్నాడు: ఈయన గారి నోరు మరీ చండాలం "సున్నతిలేనివాడు అన్యుడు, నరక పాత్రుడు అంటరానివాడు"నట. ఏదో ఋజువు చేస్తారట. అయితే వాక్యం ద్వారా ఋజువుపర్చమనండి.

– అయినను నాతోకూడనున్న తీతు గ్రీసు దేశస్థుడైనను అతడు సున్నతి పొందుటకు బలవంతం పెట్టబడలేదు. గలతీ 2:3 క్రొత్త నిబంధనలో సున్నతి పొందని తీతు యొక్క పాత్ర ఏమిటో ఈ వచనం చదివితే మీకే తెలుస్తుంది. అపోస్తులుడైన సౌలు తీతుకు వ్రాసిన పత్రిక చదవండి. అదేవిధంగా **సున్నతిపొందిన సౌలు– సున్నతి పొందని తీతు**కు మధ్య ఎలాంటి అవినాభావ సంబంధమున్నదో మీరే చదివి గ్రహించండి. (2కొరింథీ 2:12-13, 7:5-7., 8:16,17, 23-24)

క్రొత్త నిబంధననే నమ్మని వ్యక్తులు క్రొత్త నిబంధన ద్వారా ఏమి ఋజువు పరుస్తారు? యూదులు కాకుండానే (అన్యజనులైయుండి) యూదుల్లా వేషం వేసిన సాతాను సమాజం (సునగోగు) వారి వలన కలుగు దూషణ నేనెరుగుదును (ప్రకటన 2:9). **దీపవృక్షము అంటేనే యషువ మెస్సీయ.** ప్రకటన 1:13, 2:1, యషువపై నిందలు ప్రకటించునది దీపవృక్షము అవ్వదు, కుంచం క్రింద దీపము అవ్వుతాది లేదా బుద్ధిలేని కన్యకల దీపమైనా అవ్వాలి. గనుక మన దీపం ఎలాంటిదో ఎలావుందో పరిశీలించుకోవాలి.

యూదులు అంటే ఎంతో ఉన్నతమైన వాళ్ళు, గొప్ప వాళ్ళు అనుకోవడం సహజం. కాని యూదుల్లో రెండురకాల యూదులు ఉన్నారు.

1) యషువను మెస్సీయగా నమ్మిన వాక్యవివేకము కలిగిన యూదులు…{Messianic Jews}

2) యషువను మెస్సీయగా నమ్మని మూర్ఖులైన యూదులు……............{Orthodox Jews}

అపోస్తులులందరూ మొదటి కోవకు చెందితే, యషువను మెస్సీయగా నమ్మనివారు అపోస్తులులకు అబద్ధబోధకులు.

**– యషువ మెస్సీయ కాదని చెప్పువాడు తప్ప ఎవడబద్ధికుడు**? 1యోహాను 2:22. **గనుక యషువను మెస్సీయ కాదు అను బోధించువారెవరైనా మాకును అబద్ధబోధకులే:**

ఈ అబద్ధబోధకులు యషువ మెస్సీయ కాదని బోధిస్తూ ఉంటారు. యషువకి సంబంధించిన ప్రవచనాలన్నీ వేరేవాటికి సంబంధించినట్లు చెపుతారు. వాటికి తప్పుడు అర్థాలు/భావాలు చెప్పి మోసగిస్తూ ఉంటారు. లేఖనములను కలిపి చెరపడంలో వీరు చాలా ఆరితేరిన అగ్రగణ్యులు. (జెకర్యా 10:2), (యిర్మియా 8:8). వీరి వ్రాతలు చూస్తే పాతనిబంధన ప్రొఫెసర్లా? అన్నట్లుంటాయి. వీరి హెబ్రీ పాండిత్యం చూస్తే, వీరిముందు మనం నిలబడగలమా? అన్నట్లు భ్రమింపజేస్తారు. వీరి గురించి కంగారుపడవలసింది ఏమీ లేదు. **మచ్చుతునకగా వీరు వ్రాసిన ఒక విషయం చూద్దామా!**

*"యెషయా 7:14లో ఏముందంటే* ***లాకెన్, యుత్తేన్, అదోనాయ్, హులాకెన్, ఓత్, హిన్నేహ అల్మా, హరా వేయులెదెత్ బెన్ వెకారెత్ షెమా యిమ్మానుఏల్"*** అని ఉంది. కాబట్టి ప్రభువు తానే ఒక సూచన మీకు చూపును. ఇదిగో ఒక యువతి (కన్యక కాదు) గర్భవతియై యున్నది. ఆమె కుమారుని కని యిమ్మానుఏల్ అని పిలుస్తుంది అని ఉంది. ఇప్పుడు ఏం చేస్తారు. పరిశీలించుకోండి **ఈ నా రాత తప్పని ప్రపంచంలో ఎవరైనా ఋజువు చేస్తే వారికి దాసుడనౌతాను. వారి అడుగుజాడలలో నడుస్తాను. అదోనాయ్ నామములో సాక్ష్యమిస్తున్నాను.** యెషయ చెప్పే సమయానికి ఆ యువతి గర్భవతియై ఉంది. గర్భవతి అవుతుంది కాదు, కన్యక గర్భము ధరించదు. ఈ వచనము 750 సం॥లు తరువాత జరిగే యషువను గూర్చిన ప్రవచనము ఖచ్చితంగా కాదు. సెప్టోజెంట్ వారి అనువాదము వలన నరకానికి వెళ్ళే గొప్ప అవిశ్వాసము స్థిరపడింది. శాసించబడింది. కన్యక అనేది సెప్టోజెంట్ వారి అనువాదము. మిరియామ్‌ని ఎంతో గొప్ప చేసిన రోమన్ క్యాథలిక్స్ యొక్క పవిత్ర గ్రంథంలో యెషయా 7:14 చదవండి. గుంటూరు పీఠాధిపతులు గాలిబాలి గారికి కృతజ్ఞతలు చెప్పాను. పరిశీలించుకోండి. ఇప్పుడు తల ఎక్కడ పెట్టుకుంటారు? మీ పుస్తకాలు, పత్రికలు ఏం చేస్తారు? మార్చుకుంటారా? కాల్చివేస్తారా? మాయబోధల బ్రతుకు తెరువు సిద్ధాంతాలు మానుకుంటారా? కన్యక అనే మీ **కాకిగోల**ని ఏంచేస్తారు?

యెషయా 7:14లో కన్యక అని లేదు, యువతి అని ఉంది అని అంటున్నారు. హెబ్రీలో దానిని **అల్మా (ALMAH)** అని అన్నారట. హెబ్రీలో దానిని **అల్మా (ALMAH)** అంటే కన్యక కాదని వీరిగోల (**కాకిగోల**). అయితే హెబ్రీలో అల్మా అంటే కన్యక అని మాత్రమేనని ఈ క్రింది 7 రిఫరెన్సులు ఋజువు చేస్తున్నవి. <u>**The Hebrew Word ALMAH means VIRGIN**</u>

**1) Ge 24:43** Behold, I stand <natsab> by the well <'ayin> of water <mayim>; and it shall come to pass, that when <u>**the virgin <'almah>**</u> cometh forth <yatsa'> to draw <sha'ab> water, and I say <'amar> to her, Give me <shaqah>,I pray thee, a little <m@'at>water <mayim> of thy pitcher<kad> to drink <shaqah>;

**2) Ex 2:8** And Pharaoh's <Par'oh> daughter<bath> said <'amar> to her, Go <yalak>. And <u>**the maid <'almah>**</u> went <yalak> and called <qara'> the child's <yeled> mother <'em>.

**3) Ps 68:25** The singers <shiyr> went before <qadam>, the players on instruments <nagan> followed after <'achar>;among <tavek> them were <u>**the damsels <'almah>**</u> playing with timbrels <taphaph>.

**4) Pr 30:19** The way <derek> of an eagle <nesher> in the air <shamayim>; the way <derek> of a serpernt <nachash> upon a rock <tsuwr>; the way <derek> of a ship <'oniyah> in the midst <leb> of the sea <yam>; and the way <derek> of a man <geber> with <u>**a maid <'almah>.**</u>{midst: Heb. heart}

**5) Song 1:3** Because of the savour<reyach> of thy good <towb> ointment <shemen> thy name <shem> is as ointment <shemen> poured forth <ruwq>, therefore do <u>**the virgins <'almah>**</u> love <'ahab> thee.

**6) Song 6:8** There are threescore <shishshiym> queens <malkah>, and fourscore <sh@moniym> concubines <piylegesh>, and <u>**virgins <almah>**</u> without number <micpar>.

7) **Isa 7:14** Therefore the Lord <'Adonay> himself shall give <nathan> you a sign <'owth>; Behold, <u>**a virgin <'almah>**</u> shall conceive

<hareh>, and bear <yalad> a son <ben>, and shall call <qara'> his name <shem> Immanuel <'el> <'Immanuw'el>. {shall call : or , thou, O virgin, shalt call} (KJV)

**Mt 1:23** Behold <idou>, **a virgin <parthenos>** shall be with child <en> <gaster> <echo>, and <kai> shall bring forth <tikto> a son <huios>, and <kai> they shall call <kaleo> his <autos> name <onoma> Emmanuel < Emmanouel>, which <hos> being interpreted <methermeneuo> is <esti>, God <theos> with <meta> us <hemon>.{they.... or, his name shall be called}

ఇక తెలుగులోకి వస్తే రోమన్ కేథలిక్ బైబిల్ + ప్రొటెస్టంట్ బైబిల్లో ఈ పదము ఎలా వ్రాయబడినదో మీరే పరిశీలించండి:

| తోరా రిఫరెన్సులు | రోమన్ క్యాథలిక్ బైబిల్ | ప్రొటస్టెంట్ బైబిల్ | హెబ్రీ బైబిల్ |
|---|---|---|---|
| 1) ఆది 24:43 | చిన్నది | చిన్నదానితో | అల్మా |
| 2) నిర్గమ | బాలిక | చిన్నది | అల్మా |
| 3) కిర్తనలు 38:25 | యువతులు | కన్యకలు | అల్మా |
| 4) సామె 30:19 | యువతి | కన్యక | అల్మా |
| 5) పరమగీతములు 1:3 | యువతులు | కన్యకలు | అల్మా |
| 6) పరమగీతములు 6:8 | యువతులు | కన్యకలు | అల్మా |
| 7) యెషయా 7:14 | యువతి[1] | కన్యక | అల్మా |
| [1] **"కన్యక" అను సెప్టువాజింత్ అనువాదము.** | | | |
| 8)మత్తయి 1:22-23 | కన్య | కన్యక | అల్మా |

అదేవిధంగా సెప్టుజెంట్ అనువాదం ఏమి చెప్తుందో చూడండి.

Esaias 7:14 Therefore the Lord himself shall give you a sign; behold , a virgin shall conceive in the womb, and shall bring forth a son, and thou shalt call his name Emmanuel. ***The Septugint with Apocrypha Greek and English Page no 842***

సెప్టుజెంట్ అనువాదం ఎవరిద్వారా వచ్చిందో మీకు తెలుసా? 70 మంది ఆరితేరిన యూదులు హెబ్రీ భాషలో ఉన్న తోరాను (పాతనిబంధన గ్రంథమును) గ్రీకులోకి తర్జుబా చేసారు. వారుకూడా యూదులే: వారిని కూడా వీరు తప్పు అంటున్నారంటే వారు ఏ యూదులు? వీరు ఏ యూదులు? వారూ-వీరూ ఒకటి కాదా?

ఇప్పుడు **"దీపవృక్షము"** వారు వ్రాసినట్లే మాకు దాసులౌతారా? వారి వ్రాతలకు వారు కట్టుబడి ఉంటారా? మీరే వారిని అడగండి. 12-15 సం॥లు యషువయే మెస్సీయ అని బోధించి, నేడు యషువ మెస్సీయ కాదు కేవలం ఒక ప్రవక్త అని బోధించుట వారి ఆత్మీయ దిగజారిన స్థితిని సూచిస్తుంది (హెబ్రీ 6:4-6). ఐగుప్తు నుండి - కనానుకు, యెరికో నుండి యెరూషలేమునకు , యెరూషలేమునుండి సీయోనుకు, నడిచేవారి స్థితి ఒకరకంగా ఉంటే, వదిలివచ్చిన ఐగుప్తునకు తిరిగివెళ్లాలనుకోవడం, యెరూషలేము నుండి యెరికోకు దిగివెళ్లడం లాంటిది. యషువను నమ్మి, యషువతో చాలాకాలం జీవించి, యషువ సువార్తను ప్రచురించి ధర్మశాస్త్రమెరుగని యషువను మెస్సీయగా నమ్మని రబ్బీల ధనమును ఆశించి యషువనే అమ్ముకొనిన దౌర్భాగ్యజీవియైన ఇస్కరియోతు యూదా లాంటివారు నేడు మనమధ్యలో ఉండడం చాలా బాధకరంగా ఉంది. గురుగులు గోధుమల మధ్య ఉండలేవు. సాతాను ఆత్మతో నింపబడిన యూదా, సాతాను సంబంధులైన మెస్సీయను నమ్మని యూదులతో 30 వెండి రూకలకు అమ్ముడుపోయాడు. మెస్సీయను గూర్చి ఎంత నీచంగానైనా మాట్లాడగలడు. అతని హృదయమే అది. మొట్టమొదటి నుండి డబ్బు కోసమే యషువను వెంబడించాడు. అది గ్రహించి మెస్సీయ అతనికి డబ్బు సంచిని (యోహాను 12:4-6) కూడా ఇచ్చాడు. అంతరంగం సరికాని వాళ్ళు సత్యమైన బోధలో ఉండలేరు. దేమా అపోస్తలుడైన సౌలును వదిలి థెస్సలొనీకకు వెళ్లాడు (2 తిమోతి 4:10) స్వార్థ బుద్ధితో దియొత్రెఫె అపోస్తలుల బోధను అంగీకరించలేదు (3 యోహాను 9,10 వచనాలు) అపోస్తలులతో కొంతకాలం మంచిగా ఉన్న సహోదరులు, వారిని వదిలి వెళ్లి సున్నతి పొందాలి, సున్నతి, మోషే ధర్మశాస్త్రం అంటూ అనేకమందిని కలవరపరుస్తూ ఉన్నారట. (అ॥కార్య 15:24) గనుక ఇలాంటి కలవరపరచువారిని, కలవరపరచు బోధలను చూసి సత్య మెరిగినవారు కలత చెందనవసరం లేదు. కట్టె వంకర పొయ్యి తీర్చునన్నట్లు, వాక్యమే వారి వంకరతనమును సరిచేయును. వాక్య మెరుగనివారు కంగారుపడి, మోసపోతారేమో గాని వాక్యమెరిగిన వారు మోసపోరు.

రీసెంట్గా ఇదే తప్పుడు బోధలో ఉన్న ఒకవ్యక్తి యెషయా 7:14 కన్యక కాదు యవ్వన స్త్రీ **(యంగ్ ఉమన్)** అని నాకు ఇ-మెయిల్ ద్వారా వ్రాసాడు. అది తప్పు, కన్యక **(వర్జిన్)** అని ఋజువులు పంపాను. సరే, అని తర్వాత క్రిందవచనాలకి జవాబు చెప్పమన్నాడు. క్రింద వచనాల సంగతి తర్వాత చూద్దాం! **సరే, అని ఎందుకు అన్నాడు** ? ఇప్పుడు ఇతను వ్రాసిన లెటర్ ప్రకారం కన్యక అని నమ్మినట్టేనా? లేక నటనతో సరే అంటున్నాడా? లేక దాటిపోవడానికి సరే అంటున్నాడా? బుద్ధి సరియైనది కానపుడు, విచక్షణ జ్ఞానం లేనప్పుడు ఇలాగే ఉంటుంది. **అందుకే ఆధారములు లేకుండా ఎప్పుడూ ఎవరితోనూ నేను వివాదమునకు దిగను. నాకు తెలిసింతవరకూ చాలామంది బోధకులు, అబద్ధములు చాలా తేలికగా మాట్లాడతారు. మనం అనలేని మాటలను అన్నట్లు ఇతరులకు చెప్తారు. అందులోకి మెస్సీయను నమ్మని యూదులు మరీ చండాలులు. వాళ్ళ బుద్దులు సరియైనవి కావు.**

కైసరుకి పన్నియ్యవద్దని చెప్పాడని మెస్సీయను నమ్మని యూదులు పిలాతుకు ఫిర్యాదు చేసారు. చదవండి లూకా 23:2. కాని నిజంగా ఆయన ఆ మాట అన్నాడా? ఈ వచనాలు చదవండి మత్తయి 22:15-22, మార్కు 12:13-17, లూకా 20:20-26, చూసారా! యషువను మెస్సీయగా నమ్మలేని యూదుల అబద్దాలు. వీళ్ళు అబద్దికులని యషువ చెప్పాడు. అబద్ధికుల జనకుడైన అపవాది వారి తండ్రి అని యషువ చెప్పాడు (యోహాను 8:43-45)

నిజాన్ని నిజమని చెప్పలేని వీరు అబద్ధికులు: చూడండి ఈ సన్నివేశంలో వారి అంతరంగం ఎలావుందో? మత్తయి 21:23-26, మార్కు 11:27-33, లూకా 20:1-8. వాళ్ళకి తెలియదా? తెలుసు. కాని తెలిసిన నిజాన్ని నిర్భయముగా చెప్పలేని పిరికివారు+అబద్ధికులు.

యషువ యొక్క మాటలనే వారు అపార్థంచేసి, వాటికి కలిపి - చెరిపి మాట్లాడారు. చూడండి: మార్కు 14:57-59 అలాగని యషువ అన్నాడా? యోహాను 2:19-22. ఏ మందిరము గూర్చి యషువ మాట్లాడితే, దానిని ఏ మందిరమునకు ముడిపెట్లారో చూసారా? వీరి పితరులే గొప్ప అబద్ధికులు, ముడులు పెట్టడంలో మాస్టర్లు. గనుక వీరి ట్విస్టింగ్స్ చాలా జాగ్రత్తగా కనిపెట్టాలి. అది యషువకే సాధ్యం అయ్యింది, తరువాత యషువ శిష్యులైన అపోస్తలులకే సాధ్యం అయ్యింది. ఇప్పుడు కూడా యషువ శిష్యులకే వీరి మోసం తెలుస్తుంది. మిగిలినవారు తేలికగా మోసపోగలరు.

**“దీపవృక్షము”** ఎడిటర్‌కి నేను 5 ఇ-మెయిల్ లెటర్స్ వ్రాసాను. అతను ఇంతవరకూ నాకు సమాధానం వ్రాయలేదు. అతని అనుచరుడు షరోన్ వ్రాసాడు. అదీ అతని వ్యక్తిగత అభిప్రాయమేనట. గనుక అతనిని “నీవు వ్రాయవద్దు” సహోదరుడు కుమార్ రాజానే వ్రాయనివ్వు అన్నాను. గనుక అతని సమాధానం కోసం నేను వేచిచూస్తున్నాను. అత్యవసరమైతే వచ్చే సంచికల్లో అతని ఉత్తరాలతో సహా ప్రచురిస్తాను.
**“యషువ యే మెస్సీయ”** అని అపోస్తలులు బోధించారు. **యషువ మెస్సీయ కాదు అనునది 100% సాతాను బోధ.** అట్టివారితో మేము విభేదిస్తామే గాని సహవాసం చెయ్యము. **పైగా ఆ తప్పుడు బోధను మేము నిశితంగా ఖండిస్తున్నాము.** పాఠకులు సహృదయంతో అర్థం చేసుకోవలసినదిగా కోరుచున్నాము.
సహజంగా యూదులు అనగానే అన్యజనాంగమునుండి రక్షించబడినవారు, వారిని చాలా గౌరవించడం, ప్రేమించడం, వారే ఎలోహీం ప్రజలు అనుకొని వారిని చూసి రకరకాలుగా ఊహించుకోవడం జరుగుతుంది. కాని పరమతండ్రియైన యావె(శరీరం ధరించిన యషువ) వారిని గూర్చి ఏమని సాక్ష్యమిచ్చాడో ధర్మశాస్త్రము (తోరా) నుండే చూద్దామా!
**అయితే ఈ వచనాలన్నీ జాగ్రత్తగా చదవండి.**

| | | |
|---|---|---|
| 1) యెహెజ్కేలు 2:3-4, 3:4-7 | : | తిరుగుబాటు చేయువారు, విననొల్లని జనాంగము |
| 2) యెహెజ్కేలు 5:5-8 | : | అన్యజనులకన్నా మరి అధికమైన దుర్మార్గులు |
| 3) యిర్మియా 50:6 | : | త్రోవతప్పిన గొఱ్ఱెలు |
| 4) యెహెజ్కేలు 33:31 | : | గొప్ప నటనాపరులు |
| 5) కీర్తనలు 81:13 | : | మాటవిననొల్లని జనాంగం |
| 6) 1రాజులు 12:25-33 | : | తప్పుడు ఆలోచనలు కలిగినవారు |
| 7) యిర్మియా 5:26-31 | : | ఘోరమైన భయంకర కార్యములు చేయువారు. |

ఇవి కేవలం చాలా తక్కువ ఉదాహరణలు. ఇశ్రాయేలు - యూదా జనాంగం ఎంత నీచమైన కార్యములు పరమతండ్రికి వ్యతిరేకంగా చేసారో తోరాలో మనం చదువవచ్చు. ఎన్నిసార్లు వాళ్ళమీదికి శిక్షపంపించాడో ఎలా వారిని ప్రవక్తలద్వారా తిట్టి, శత్రువులను రేపి శిక్షించాడో మనమెరుగనిది కాదు. గనుక యూదులంటే అన్యులకంటే గొప్పవాళ్ళేమీ కాదు. యూదులకన్నా అన్యులే బెటర్ అని యెహెజ్కేలు 5:5-8లో పరమతండ్రియైన యావె సాక్ష్యమిస్తున్నాడు.
**మేము అబ్రహాము సంతానం, మోషే మా ప్రవక్త, పరమతండ్రి యావె మా ఎలోహీం అని యూదులు ఎంత గొప్ప కబుర్లు చెప్పినా ఇసుక రేణువుల్లాంటి ఇశ్రాయేలీయులలో శేషము మాత్రమే రక్షించబడతారు** రోమా 9:27. మిగతా వారంతా నరకాన్కిపోతారు. గనుక ఇప్పుడు మనం వెంబడించే యూదులు ఇసుకరేణువుల్లాంటివారా? లేక పరమునకు చేరే శేషమైన జనాంగమా? అనేది మనం పరిశీలించుకోవాలి. ఇసుక రేణువుల్లాంటి ఇశ్రాయేలీయులు ఎంతసేపూ ఇహసంబంధమైన వాటి మీదే మనస్సుంచుకొని, ఇశ్రాయేలు రాజ్యం కోసమే బాధపడుతున్నారు కాని యషువ మెస్సీయగా వచ్చినది ఈ లోక రాజ్యం చేయడాన్కి కాదు (యోహాను 18:36-38). దానిని సాతాను పరిపాలిస్తూనే ఉన్నాడు (మత్తయి 4:8-11). ఇశ్రాయేలు రాజ్యమును గూర్చి తెలుసుకోవడం మన పనికాదని (అ॥కార్య 1:6-8) చెప్పబడినది.
ఒకసారి ఇంటర్‌నెట్‌లో నాకు ఒక యూదుడు పరిచయమయ్యాడు. నాతో చాటింగ్ చేస్తూ ఉండేవాడు. పరిచయమైన కొద్దికాలంలోనే యషువను గూర్చిన చాలా వ్యతిరేకంగా వ్రాస్తూ ఉండేవాడు. ధర్మశాస్త్రం గూర్చి మేము వ్రాసుకుంటూ ఉండేవాళ్ళం. ఏదో ఒక సందర్భంలో “హిందూ దేశంలో ఉన్న నీకేమి జీవముగల దేవుడి గూర్చి తెలుసు? మీదంతా విగ్రహసంబంధమైనది క్రైస్తవత్వం కూడా అంతేగదా” అన్నాడు. మీ మూలపితరులు ఎవరు? అని అడిగితే అబ్రహాము అన్నాడు. అబ్రహాము కూడా విగ్రహారాధికుడే నీకు తెలియదా? అని అడిగి, మీ తోరాలో (ధర్మశాస్త్రంలో) యెహోషువ 24:2 చదవమన్నాను. పేస్ట్‌చేసి పంపించాను. చాలా బాధపడిపోయాడు. చూడు సోదరుడా, విగ్రహారాధన, దేవతలభక్తి నుండి యూదయ మతం వచ్చింది గాని నీవేదో గొప్ప అని చెప్పకు. ఖచ్చితంగా చెప్పాలంటే అబ్రహాము మీకు కాదు మాకు మూలపితరుడు అన్నాను. ఇక ద్వేషించడం మొదలెట్టాడు. “నీవు యూదుల వ్యతిరేకివి” అన్నాడు. క్రైస్తవులేమో “నీవు యూదుడవా?” అని అడుగుతున్నారు. ఎంతసేపూ ఏదో ఒకపేరు పెట్టి ప్రక్కకి గెంటివెయ్యాలని చూస్తారే గాని వాస్తవాన్ని అంగీకరించే మనసు మనుష్యులలో కనబడడంలేదు. అలా అనుకుంటే ప్రపంచంలో ప్రజలందరూ ఎలోహీం బిడ్డలే. ఎవరు ఆయన బిడ్డలు కారు? సమస్త మానవుల ఆత్మలకు తండ్రి అని (సంఖ్యా 27:15) తోరాలో ఉంది చూడు అంటే: కట్ చేసేసాడు. చూడండి మనుష్యులలో ఎంత గర్వం పేరుకుపోయి ఉందో?

| **యషువను మెస్సీయగా తిరస్కరించిన యూదులు**<br>**ఇసుక రేణువుల్లాంటి యూదులు)** | **యషువను మెస్సీయగా నమ్మి, వెంబడించిన యూదులు**<br>**(ఇసుక రేణువుల్లాంటి యూదులు)** |
|---|---|
| ఈ యూదులు సున్నతి పొందవలెననుచూ (అ॥కార్య 15:1,5,24) అన్యజనులను కలవరపరచుచూ తిరుగుచున్నారు.సన్నతి పొందవలెనని భిన్నమైన సువార్తను (గలతీ 1:6) బోధించినారు. ధర్మశాస్త్ర సంబంధమైన నీతి అనే సున్నతి (గలతీ 2:1-16) పొందవలెనని బలవంతం చేయుచున్నారు(గలతీ 6:12-13), (ఫిలిప్పీ 3:2) | మోయలేని కాడియైన సున్నతిని అన్యులపై రుద్దవద్దని హెచ్చరింపబడిరి. (అ॥కార్య 15:10, 19-20,28,29) సున్నతితో సంబంధం లేదని బోధించబడిరి. విగ్రహ సంబంధమైన అపవిత్రతను, జారత్వమును, గొంతుపిసికి చంపిన రక్తమును విసర్జించమని బోధించిరి (అ॥కార్య 15:20,28,29) |
| బలులు నైవేద్యములు అర్పించుకుంటూ వచ్చిన మెస్సీయను వదిలి ఇంకా మెస్సీయ రాలేదనుకొనుచూ భ్రమలో మెస్సీయ కొరకు ఎదురు చూస్తున్నారు. | మెస్సీయను కనుగొని (యోహాను 1:45, 4:46) కాలమును గుర్తించి ఆత్మతోను సత్యముతోను ఆయనను ఆరాధిస్తూ ఆయన రక్తం ద్వారా రక్షింపబడినారు. |
| అక్షరానుసారమైన భక్తి అంటే శారీరక సున్నతి (రోమా 2:29) కలిగి ఉన్నారు. | ఆత్మనుసారమైన భక్తి అంటే హృదయ సున్నతి (రోమా 2:29) కలిగి ఉన్నారు. |
| ధర్మశాస్త్రమును కలిగి ఉన్నారే గాని దానిని బట్టి నడువరు (రోమా 2:13, అ॥కార్య 7:53) | ధర్మశాస్త్రము ననుసరించి నీతిమంతులుగా తీర్చబడినవారు (రోమా 2:13) |

| | |
|---|---|
| సూచక క్రియలు చేయమని అడిగే స్థితిలో ఉన్నారు. (మత్తయి 12:38-40) (1కొరింథీ 1:22) | ఆయనే వాక్యము గనుక వాక్యమునకే ఎక్కువ ప్రాముఖ్యత. (2 పేతురు 1:19) |
| తండ్రిని అంగీకరిస్తున్నామంటూ కుమారుని (మెస్సీయను) ముద్దుపెట్టుకోలేని వారు. వీరే మెస్సీయ విరోధులు.(కీర్తన 2:12, 1యోహాను 2:22) | కుమారుడే తండ్రి అని నమ్మి (యోహాను 14:8-10), ఆ బోధయందు నిలిచి ఉండుట. 3యోహాను 9వ వచనం. |
| యషువను మెస్సీయ అని నమ్మని అబద్ధికులు (1 యోహాను 2:22) | యషువయే మెస్సీయ అని నమ్మిన సత్యవంతులు. (అ॥కార్య 17:3, 18:28) |
| కఠినపర్చబడిన కర్కోటకులు (అ॥కార్య 19:9) | యషువను అంగీకరించిన విధేయులు (అ॥కార్య 17:4) |
| రక్షించబడు వారికి అడ్డుబండలు (1థెస్స 2:15,16) అన్యజనుల రక్షణకు అడ్డుబండలు | సర్వోన్నతుడైన ఎలోహీం దాసుల రక్షణమార్గం ప్రచురించువారు (అ॥కార్య 16:17) |
| గొఱ్ఱెపిల్లను చంపుకుంటూ, దాని రక్తం గడపల మీద వ్రాసుకుంటూ పస్కాను ఆచరించువారు. (లేవీ 23:5-8) | మెస్సీయనే లోకపాపమును తీసివేయు గొఱ్ఱెపిల్లగా అంగీకరించి రొట్టె-ద్రాక్షారసమును తినువారు (1కొరింథీ 5:7,8) |
| బలులు అర్పించుకుంటూ పండుగలు చేసుకుంటూ ఉంటున్నారు. లేవీ 23వ అధ్యాయం. | యషువ మెస్సీయను స్తుతిస్తూ పండుగలను ఆచరిస్తున్నారు (అ॥కార్య 2:1) |
| ఆచారాలకు విలువ యిచ్చేవారు మత్తయి 15:1-2 | వాక్యమునకు విలువ ఇచ్చేవారు మత్తయి 15:3-6 |
| ధర్మశాస్త్ర ప్రకారంగా జీవిస్తున్నట్లు, నడుస్తున్నట్లు నటిస్తూ దానికి వ్యతిరేకమైన జీవితం జీవించువారు. (అ॥కార్య 7:53, 23:2-5) | ధర్మశాస్త్రము ప్రకారంగానే జీవిస్తూ నీతిమంతులుగా తీర్చబడుచున్నారు. (లూకా 1:5, అ॥కార్య 24:14,15, 25:8) |
| సబ్బాతును ఆచరించువారే గాని సత్యము విషయంలో మూర్ఖులు సబ్బాతు రోజునే చాలా చెడు ఆలోచనలు కలిగి ఉన్నారు. (అ॥కార్య 13:48,50, 14:2,5,17:5,13) | సబ్బాతును ఆచరిస్తూ సత్యమార్గంలో నడుచుచూ మెస్సీయను నమ్మిన యూదులు+అన్యజనులు. (అ॥కార్య 13:42,44) ఆదివారం అనే ప్రసక్తి వీళ్ళకి తెలియదు అసలు బైబిల్లో ఆదివారం అనే మాటలేదని బైబిల్ సొసైటీవారే అంగీకరించారు. |
| ఆదికాండం నుండి మలాకీ వరకునే నమ్మి అందులో వ్రాయబడిన పండుగలనే బలులు అర్పిస్తూ చేసుకుంటూ జీవిస్తున్నారు. | ఆదికాండం నుండి ప్రకటన వరకూ నమ్మి, అందులో వ్రాయబడిన పండుగలనే నమ్మి వాటిని ఆచరిస్తూ మెస్సీయను స్తుతిస్తున్నారు. క్రిస్మస్, లెంట్, గుడ్‌ఫ్రైడే, ఈస్టర్‌సన్‌డే మొదలైనవి అన్యజాతి పండుగలు వీరికి అసలు తెలియవు. |
| యాకోబును చంపినపుడు పేతురును పట్టుకొనుటకు ఇష్టపడిన యూదులు (అ॥కార్య 12:1-3) | పేతురు కొరకు ప్రార్థన చేయుచున్న యూదయ సమాజము (అ॥కార్య 12:5,12) |
| పాఫు అనే ఊరిలో ఉన్న గారడీ వాడును అబద్ధ ప్రవక్తయునైన బర్‌యేసు అను ఒక యూదుడు (అ॥కార్య 13:6) | సెర్గిపౌలు అను మెస్సీయను నమ్మిన అధిపతి (అ॥కార్య 13:7) |
| పిసిదియలోని అంతియొకయ సమాజము (అ॥కార్య 13:14) యూదులు జనసమూహములను చూచి మత్సరముతో నిండుకొని దూషించుచు, సౌలు చెప్పిన వాటికి అడ్డము చెప్పిరి.(అ॥కార్య 13:45-46) యూదులు భక్తి మర్యాదలు గల స్త్రీలను ఆ పట్టణపు ప్రముఖులను రేపి సౌలునకును బర్నబాకును హింస కలుగజేసి, వారిని తమ ప్రాంతముల నుండి వెళ్ళగొట్టిరి. (అ॥కార్య 13:50) | అనేకులు యూదులును, భక్తిపరులైన యూదామత ప్రవిష్టులును సౌలును బర్నబాను వెంబడించిరి (అ॥కార్య 13:43) అన్యజనులు+నిత్యజీవమునకు నిర్ణయించబడినవారు విశ్వసించిరి.(అ॥కార్య 13:48) |
| ఆకాశవైఖరులను ఎరిగేవారు మత్తయి 16:3 | కాలములు సూచనలను వివేచించువారు మత్తయి 16:3 |
| అవిధేయులైన యూదులు అన్యజనులను పురికొలిపి వారి మనస్సులలో సహోదరుల మీద పగ పుట్టించిరి. (అ॥కార్య 14:2) కొందరు యూదుల పక్షముగా ఉండిరి (అ॥కార్య 14:4) అన్యజనులును యూదులును తమ అధికారులతో కలిసి వారిమీద పడి వారిని అవమానపరచి రాళ్ళు రువ్వి చంపవలెనని యుండిరి (అ॥కార్య 14:5) | ఈకొనియలో సమాజమందిరములో బోధించగా అనేకులు, యూదులును గ్రీసు దేశస్థులును నమ్మిరి (అ॥కార్య 14:1) కొందరు అపోస్తలుల పక్షముగా ఉండిరి.(అ॥కార్య 14:4) |
| సున్నతి పొందితేనే రక్షణ అనే గోల చేయువారు అ॥కార్య 15:1 | సున్నతితో సంబంధం లేదు అని బోధించువారు అ॥కార్య 15:19-29 |
| అంతియొకయ నుండి ఈకొనియ నుండియు యూదులు వచ్చి జనసమూహములను తమ పక్షముగా చేసికొని, సౌలు మీద రాళ్ళురువ్వి చనిపోయెనని పట్టణము వెలుపలికి ఈడ్చిరి (అ॥కార్య 14:19) | శిష్యులు అతని చుట్టూ నిలిచియుండగా అతడు లేచి మరునాడు దెర్బేకు బయలు దేరిపోయెను. అనేకులను శిష్యులనుగా చేసాడు (అ॥కార్య 14:21,22) |

| | |
|---|---|
| సున్నతి పొందవలెననే యూదులతో విశేష వివాదము తర్కము జరిగినది (అ॥కార్య 15:1,5) | అన్యజనులకు సున్నతి అవసరంలేదని తీర్మానించడమైనది (అ॥కార్య 15:10,19,23) |
| థెస్సలోనికలోని యూదుల సమాజమందిరములో యషువయే మెస్సీయ అని బోధించుచుండగా... అయితే యూదులు మత్సరపడి పనిపాటులు లేక తిరుగుకొందురు దుష్టులను వెంటబెట్టుకొని గుంపుకూర్చి పట్టణమెల్ల అల్లరిచేయుచు యాసోను ఇంటిమీద పడిరి. (అ॥కార్య 17:5) | కొందరును భక్తిపరులగు గ్రీసు దేశస్థులలో చాలామందియు, ఘనత గల స్త్రీలలో అనేకులును ఒప్పుకొని సౌలుతోను, సీలతోను కలిసికొనిరి (అ॥కార్య 17:4) యాసోను కూడా సౌలును వెంబండించిన శిష్యుడు |
| బెరయలోని యూదుల సమాజమందిరములో బోధించగా థెస్సలోనికలో యుండు యూదులు తెలుసుకొని అక్కడికి వచ్చి జనసమూహములను రేపి కలవరపరచిరి ( అ॥కార్య 17:13) | వారు లేఖనములు పరిశోధించిరి గనుక వారిలో అనేకులు, ఘనతగల గ్రీసు దేశస్తులైన స్త్రీలలోను పురుషులలోను విశ్వసించిరి (అ॥కార్య 17:11-12) |
| ఏథెన్సులోని యూదుల సమాజమందిరములలో బోధించగా కొందరు వాదించిరి, వదరబోతనిరి, అన్యదేవతలను ప్రచురిస్తున్నాడనిరి, రకరకాలుగా మాట్లాడిరి. కొందరైతే అపహాస్యం చేసిరి (అ॥కార్య 17:17,18,19,32) | కొందరు మనుష్యులు హత్తుకొని విశ్వసించిరి (అ॥కార్య 17:34) అరెయొపగీతుడైన దియొనూసియు, దమరి అను ఒక స్త్రీయు వీరితో కూడ మరికొందరునుండిరి. |
| కొరింథు పట్టణములో యూదుల సమాజమందిరములలో తర్కించుట, ఒప్పించుట, ఎదురాడి దూషించిన యూదులున్నారు (అ॥కార్య 18:6) | అనేకులు కొందరు, నమ్మి విశ్వసించారు (అ॥కార్య 18:8)<br>బహు జన సమూహం అక్కడ ఉన్నారు (అ॥కార్య 18:10) |
| ఫెలిక్సు మెస్సీయను గూర్చి విన్నాడు.భయపడ్డాడు. ద్రవ్యమేమైనా దొరుకుతుందేమోనని సౌలును పిలుస్తూ ఉండేవాడు కాని యూదులచేత మంచివాడనిపించుకోవాలని సౌలును బంధకాల్లోనే ఉంచిపోయాడు (అ॥కార్య 24:24-27) | అందుకు సౌలు - నేను కిలికియలోని తార్సువాడనై యూదుడను; ఆ గొప్ప పట్టణపు పౌరుడను. (అ॥కార్య 21:39) నేను కిలికియలోని తార్సులో పుట్టిన యూదుడను. (అ॥కార్య 22:3) |
| ఆసియ నుండి వచ్చిన దుష్టులైన యూదులు (అ॥కార్య 21:27,28,30) | ఈ మనుష్యులు (సౌలు-సీల) యూదులైయుండి (అ॥కార్య 16:20) |
| సౌలును బ్రతకనివ్వద్దని, చంపివేయ్యమని కేకలు వేస్తూ తమపై బట్టలు విదుల్చుకొని, ఆకాశము తట్టు దుమ్మెత్తి పోసిన యూదులు (అ॥కార్య 22:22) | అలెక్సంద్రియవాడైన అపొల్లో అను ఒక యూదుడు ఎఫెసునకు వచ్చెను. (అ॥కార్య 18:24) ఏమిటి ఇతని బోధ? ఎవరు ఇతను? అని పరిశీలిస్తే యషువయే మెస్సీయ అని లేఖనముల ద్వారా అతడు దృష్టాంతరపరచి, యూదులవాదమును బహిరంగముగాను గట్టిగాను ఖండించుచువచ్చెను. (అ॥కార్య 18:28) అంటే ఈయన మెస్సీయను నమ్మిన యూదుడు. |
| ప్లీడర్ ద్వారా నేరములు మోపిన యూదులు (అ॥కార్య 22:30, 24:1,2) | ఇతనివలె మెస్సీయను నమ్మిన యూదులు బహుజన సమూహముగా కొరింథు పట్టణములో ఉన్నారు (అ॥కార్య 18:10) యెరూషలేములో మెస్సీయను నమ్మిన యూదులు కొన్నివేల మంది ఉన్నారు. (అ॥కార్య 21:20) |
| సౌలును చీల్చివేయాలనెడి మనస్సు కలిగిన యూదులు (అ॥కార్య 23:10) | |
| సౌలును చంపువరకు అన్నపానములు పుచ్చుకొనమని ఒట్టుపెట్టుకొనిన 40 మంది యూదులు (అ॥కార్య 23:12-15, 20,21) | |
| ప్రధానయాజకుడైన అననీయ సౌలును నోటిమీద కొట్టమనుట (అ॥కార్య 23:2) | మెస్సీయ ఏర్పరచుకొనిన 12మంది శిష్యులు మెస్సీయను నమ్మిన యూదులు సౌలు మెస్సీయను నమ్మిన యూదుడు |
| పులిసిన పిండి గల బోధచేయువారు మత్తయి 16:6,11 | పులిపిండి లేనివారు 1కొరింథీ 5:7 |
| పునరుత్థానమును నమ్మని వారు. మత్తయి 22:23, అ॥కార్య 4:2, 17:32 | పునరుత్థానమును నమ్మువారు మత్తయి 22:30-33 |
| ధర్మశాస్త్ర నిష్ఠ కలిగినవారు అ॥కార్య 22:3 | ధర్మశాస్త్రముననుసరించిన భక్తిపరులు అ॥కార్య 22:12 |

.....నిజం మాట్లాడితే చాలు ముఖం ముడిచేసుకుంటారు. ఇక శత్రువుని చూసినట్లు చూస్తారు. వాస్తవాన్ని అంగీకరించని వారిలో యావె మనసు ఏమున్నట్లు? మొదటి శతాబ్దంలోకూడా మెస్సీయ మార్గమును గూర్చి చాలా అల్లరి జరిగిందని అ॥కార్య 19:23 ఋజువుపరుస్తుంది. ఏదిఏమైనా ఎలోహీం వాక్యము సత్యము గనుక ప్రజలు దానిని అంగీకరించినా, తిరస్కరించినా ఉన్నది ఉన్నట్లుగా చెప్పవలసిన బాధ్యత సత్యమెరిగిన వారిపై ఉంది. అందుకే యూదులలో ఉన్న వ్యత్యాసములను మీరు జాగ్రత్తగా చదివి సత్యమును గ్రహించండి. ఇప్పుడు యూదుడని, గ్రీసుదేశస్థుడని, ఎవరనీ లేదు మెస్సీయను నమ్మని పక్షమున మనుష్యులకు రక్షణలేదు. అది గ్రహిస్తే చాలు.

అనేకులు, విశేషముగా సున్నతి సంబంధులును, అవిధేయులును వదరుబోతులును, మోసపుచ్చువారునైయున్నారు. వారి నోళ్ళు మూయింపవలెను....
ఈ హేతువు చేత వారు యూదుల కల్పన కథలను, సత్యమునుండి తొలగిపోవునట్టి మనుష్యుల కట్టడలను లక్ష్యపెట్టక, విశ్వాసవిషయమున స్వస్థులగు నిమిత్తము వారిని కఠినముగా గద్దింపుము.

తీతు 1:10,11,13,14

**యషువ ప్రవక్తే :** అని దీపవృక్షం వారు జూలై 2008లో ప్రకటించారు. కాదు ప్రవక్తకన్నా గొప్పవాడు, మరియు మెస్సీయ అని మేము వాక్య ఋజువులతో చూపిస్తే దానికి సరియైన సమాధానం వాక్యం ద్వారా చెప్పలేక సహోదరుడు కుమార్ రాజా వారు దబాయిస్తూ వ్రాసిన లెటర్ పాఠకులైన మీరే చదవండి.

**from Kumar Raja <** shema_yahuda@yahoo.com>
hide details Dec 25 (4 days ago)
reply-to shema_yahuda@yahoo.com
**to "Bro.Isaac E. Kusuma"**<isaacekusuma@gmail.com>
date Dec 25, 2008 1:43PM
subject Re: Yahshua is not simply a prophet greater than prophet and Messiah

if u say that yahshua is greater than prophet so then what? it does not mean that he is equal to Hashem (god) or not a savior and to be praised(reverend). if u say (ofcourse it doesnt belongs) that isaiah 7:14 belongs to yashua, is there any word written in that verse to praise Messiah? then why ur praying Messiah? so stop doing pagan dietism. (praying to yahshua). please read exodus 20th chapter, our first commanment is **"IAM THE LORD UR GOD NONE OTHER THAN BE UR GOD".**
no other god before me nor behind me. (isa 43:10). so start researching now.

అయితే ఏమిటి? ఆయన ఏమైనా సర్వశక్తిమంతుడా (దేవుడా?) లేక రక్షకుడా అని ఈయన గారి వాదము. అవును సర్వశక్తిమంతుడే, రక్షకుడే. కాదనడాన్కి ఈయన గార్కి వాక్యాధారమేది? తోరా (ధర్మశాస్త్రము) ప్రకారం దేవుడొక్కడే. పైన ఆకాశమందు గాని, క్రింద భూమిమీదగాని, భూమి క్రింద నీళ్ళలోగాని ఆయన (యావె) తప్ప ఎవరునూలేరు. ఉండరు. ఉండకూడదు. దేవుడొక్కడే అనే సంగతి దయ్యములకు కూడా తెలుసు (యాకోబు 2:19). యాకోబు పత్రిక అన్యదేశములయందు చెదిరియున్న పండ్రెండు గోత్రముల ఇశ్రాయేలువారికి వ్రాసాడు. అసలు క్రొత్తనిబంధన 27 పుస్తకములు యూదులకొరకే వ్రాయబడిన సంగతి మర్చిపోయి సహోదరుడు కుమార్ రాజా వారు మాట్లాడుచున్నారు.

క్రైస్తవులు కూడా దేవుడు ఒక్కడే అని నమ్ముతారు. త్రిత్వము అని వారు అంటున్నప్పటికీ, ముగ్గురూ ఒక్కటే అంటారు గాని ముగ్గురు వేరు వేరు వ్యక్తులు అనరు.

ఉదా:- 1×1×1 = 1

1+1+1= 3 కాదు. చూడండి 1×1×1 =1 అన్నా, ఓన్లీ ఒన్ అన్నా ఒక్కటే.

తండ్రి ఒక దేవుడు, కుమారుడు ఒకదేవుడు, పరిశుద్ధాత్మ ఒకదేవుడు కాని ఈ ముగ్గురు ఒకటే అంటారు. తోరా (ధర్మశాస్త్రం) ప్రకారం ఒక్కడే అని ఋజువు చేయడాన్కి చాలా వాక్యాలు ఉన్నాయి. అసలు తోరా (ధర్మశాస్త్రం) ఒక్కడు అనే ఖండితంగా చెప్తుంది. ఆయన ఒక్కడే ఉన్నప్పుడు ఒక్కడిగానే అన్నిపనులు చేసుకోవాలి. గనుకనే యెషయా 9:6లో ఈ విషయం వివరించబడినది. ఆయనే అన్నీ అయ్యి చేయవలసివచ్చింది. శిశువు, కుమారుడు, రాజ్యభారము, ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన ఎలోహిం, నిత్యుడగు తండ్రి, సమాధానకర్తయగు అధిపతి అన్నీ యషువ మెస్సీయై ఉన్నాడు. దీనిని యూదులు గాని అన్యులు కాని కాదనడాన్కి సరిపోరు.

క్రైస్తవులెవరైనా యషువ కుమారుడు అంటే దేవుడికి కొడుకేంటి అని యూదులు అడుగుతారు. ఈ ప్రశ్నకి సరియైన సమాధానం చెప్పలేక మౌనమైపోతారు క్రైస్తవ బోధకులు. కాని, సామెతలు 30:4 చూస్తే ఆయన పేరేమో ఆయన కుమారుని పేరేమో నీకు తెలిసియున్నదా? అని ఉంది. కీర్తనలు 2:12లో కుమారుని ముద్దు పెట్టుకొనుడి: లేనియెడల ఆయన కోపించును అని ఉంది. కుమారుడంటే ఇశ్రాయేలీయులే అంటారు. లేఖనములెరుగని యూదులు. అయితే యూదులు మెస్సీయకు సంబంధించిన ప్రవచనములుగా (348 ప్రవచనాలు) వాళ్ళ పుస్తకాలలో వ్రాసుకున్నారు అందులో ఆది 49:8,9 వచనాలలో "నా కుమారుడా" అని ఉంది. మెస్సీయ కుమారుడుగా పిలవబడలేదా? అలా కుమారుడిగా పిలవబడిన మెస్సీయయే యెషయా 9:6 ప్రకారం నిత్యుడగు తండ్రి కాదా? నిలదీసి యూదులను అడగండి. మాట్లాడితే 39 పుస్తకాలలో సంగతులు 27లో చూసుకోవాలి అంటున్న సహోదరులు అసలు 27 పుస్తకాలు ఎవరి కొరకు వ్రాసారో తెలుసా? అపోస్తలులు వాళ్ళకోసమే(యూదుల కోసమే) వ్రాసారు.

అపోస్తలులందరూ లేఖనములు బాగుగా ఎరిగిన యూదులు. శాస్త్రులు, పరిసయ్యులు, ధర్మశాస్త్రోపదేశకులు లేఖనములెరుగని అంధులైన మార్గదర్శకులు. అందుకే యషువ మెస్సీయ వారిని:

1. వ్యభిచారులైన చెడ్డతరమువారని....................................................... మత్తయి 12:38
2. వారు గ్రుడ్డివారైయుండి గ్రుడ్డివారికి త్రోవచూపువారని.............................. మత్తయి 15:14
3. పరిసయ్యులు, సద్దుకయ్యులు పులిపిండివారని......................................మత్తయి 16:6,11
4. సుంకరులు, వేశ్యలకన్నా హీనమైనవారని.............................................మత్తయి 21:31
5. వేషధారులు, శోధకులని............................................................... మత్తయి 22:18
6. లేఖనములు, ఎలోహీం శక్తిని ఎరుగనివారని......................................... మత్తయి 22:19
7. అంధులైన మార్గదర్శకులని............................................................ మత్తయి 23:16
8. అవివేకులారా! అంధులారా అని...................................................... మత్తయి 23:17
9. సర్పములారా! సర్పసంతానమా అని................................................. మత్తయి 23:33
10. నరహంతకులని......................................................................... మత్తయి 23:34

తిడుతూ ఉండేవాడు. యూదులంటే గొప్ప అని మాట్లాడువారు సరిగా లేఖనములు ఎరుగని వారు మాత్రమే. యూదుల్లో రెండురకాలు ఉన్నారు. మేము ఇద్దరి గూర్చి వ్రాస్తున్నాము. యూదుల్లోని మంచి వారి లిస్ట్ అటులనే యూదులలోని నీచమైన వారి లిస్ట్ రెండు మా దగ్గర ఉన్నాయి. గనుక రెంటినీ మిక్స్ చేసి మాట్లాడవద్దు. వాక్యమును సరిగా విభజించి బోధించుట మంచిబోధకుని పనియై యున్నది.

27 పుస్తకములు ఎందుకు వ్రాయబడినవంటే 39 పుస్తకాలలోని సంగతులు అర్థంకాక సతమతమవుతున్న యూదుల కొరకు లేఖనములు బాగుగా ఎరిగిన అపోస్తలులు వ్రాసారు. ఎవడో మతిభ్రమించినవాడు. బుద్ధిహీనుడు తప్ప మిగతావాడెవడూ 27 పుస్తకాలలో తప్పులున్నవని చెప్పడు. అసలు బైబిలును రెండు ముక్కలుగా (39వేరని, 27 వేరని) విభజించి బోధించువాడు సాతాను ఏజెంట్ మాత్రమే.

లేఖనములెరుగని యూదులు అసూయపరులు: అపోస్తలులు సువార్తచేయుచున్న కాలంలో వారు సువార్తను వినకపోగా, నమ్మకపోగా వినేవారికి నమ్మేవారికి ఎన్నోరకాలుగా అడ్డుబండలుగా జీవించారు. అన్యులు మారిపోతూ యషువను మెస్సీయగా స్వీకరిస్తూ నిత్యజీవమునకు వారసులు అవ్వుతుంటే (అ॥కార్య 13:46-48) చూసి ఓర్వలేక, భారమైన కాడివంటి సున్నతి అన్యజనులు సున్నతిపొంది మోషే నియమించిన ఆచారం ప్రకారం నడిస్తే వారికి రక్షణ లేకపోతే రక్షణ వారికి ఉండదు అంటూ అసూయ బోధలు చేయడం (అ॥కార్య 15వ అధ్యాయం) మొదలెట్టారు. సౌలు ఎక్కడ బోధచేస్తుంటే అక్కడికి వెళ్ళి అల్లర్లు సృష్టించారు. అ॥కార్య 13:44,45, 14:4,5,19,20, 17:4,5-9,13, 18:6,12, 19:9,23, 20:3,19, 21:27, 22:22-24, నేడు మన మధ్య జరుగుతున్న భాగోతపు బోధకూడా ఇదే. అందుకే అన్యజనులను సున్నతి పొందమంటున్నారు. 27 పుస్తకాలను నమ్మవద్దంటున్నారు. యషువను కేవలం ఒక ప్రవక్తగానే అంగీకరించమంటున్నారు. ఈ చెత్తబోధ అపోస్తలుల కాలంలోనే ఉంది. ఇదేమీ పెద్ద గొప్పబోధేమీ కాదు.

మెస్సీయ $3^{1/2}$ సం॥లు సువార్తచేయుచున్న రోజుల్లో లేఖనములు ఎరుగని యూదులు ఆడిన నాటకాలు ఎన్నో ఉన్నాయి. అవి మీకు తెలియాలంటే మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్తలు బాగుగా చదవండి. అపోస్తలులు $3^{1/2}$ సం॥లు యూదులకు సువార్త చేసిన కాలములో లేఖనములు ఎరుగని యూదులు ఆడిన నాటకాలు మీకు అర్థం కావాలంటే అపోస్తలుల కార్యములు + పత్రికలు చదవండి.

మరలా మరలా వ్రాస్తున్నాను క్రొత్తనిబంధన 27 పుస్తకములు లేఖనములు అర్థంకాని యూదులకొరకే వ్రాయబడినవి. యెరూషలేములో కాపురమున్న భక్తిగల యూదులు పెంతెకోస్తురోజున జరిగిన సన్నివేశమునకు తోరాలో (ధర్మశాస్త్రము) ఏముందో తెలుసుకోకుండా, అపహాస్యము చేసారు (అ॥కార్య 2:5-13) దానికి తోరా (ధర్మశాస్త్రము) అంటే 39 పుస్తకములు ఎంతో చక్కగా ఎరిగిన కేఫా (పేతురు) సమాధానం చెప్పాడు. 39 పుస్తకాలలో ఒకటైన యోవేలు ప్రవచనం వివరించగా, అపహాస్యం ఎగిరిపోయి వాక్యంతో హృదయంలో పొడవబడి సహోదరులారా! మేమేమి చేతుమని అడిగి, కేఫా (పేతురు) చెప్పినట్లుగా విని 3000 మంది యషువను మెస్సీయగా అంగీకరించి యషువ మెస్సీయ నామమున బాప్తిస్మం పొంది అపోస్తలుల బోధను సహవాసమును వెంబండించారు. అదేవిధంగా యూదులకు అర్థంకాని అనేకమైన విషయాలు 39 పుస్తకాల్లోంచి తీసిచూపించి వాటినే 27 పుస్తకాలుగా వ్రాసారు. అందులో అన్యజనులకు సున్నతి అవసరంలేదనే సంగతిని (అ॥కార్య 15:15-20) వివరించుట జరిగినది. ఈ తప్పుడు యూదుల యొక్క నీచమైన ఆలోచనలన్నీ 27 పుస్తకాలలో వ్రాయబడినవి గనుక నేటి ఈ తప్పుడు యూదులు 27 పుస్తకాలను చదవొద్దని, వాటిలో ఏవేవో తప్పులున్నవని, ఒకదానితో వేరొకటి సరిపోవడంలేదని, ఎవరో కల్పించి వ్రాసేసారని సోది వ్రాతలు వ్రాస్తూ భ్రమపరచడానికి ప్రయత్నిస్తున్నారు. కాని వాస్తవంగా 27 పుస్తకాలు చాలా జాగ్రత్తగా చదివినవాడే 39 పుస్తకాలలోని సంగతులు అర్థం కాగలవు.

మత్తయి సువార్త లేఖనములెరుగని యూదుల కనువిప్పు కొరకు వ్రాయబడింది. 39 పుస్తకాలలోని 48 నుండి 50 ప్రవచనములు ఎత్తి మత్తయి వ్రాసాడు. ఆనాటి లేఖనములెరుగని యూదులు యషువను మెస్సీయగా అంగీకరించలేని వారికొరకే మత్తయి యషువే మెస్సీయ అని ఋజువు చేస్తూ వ్రాసాడు. అందులో ఒక ప్రవచనం యెషయా 7:14 దానినే మత్తయి 1:22లో ఎత్తి వ్రాసాడు ఇది నేను వ్రాసింది కాదు లేక ఎవరో వ్రాసింది కాదు. సాక్షాత్తు లేఖనములు బాగుగా ఎరిగిన యూదుడైన మత్తయి వ్రాసినది.

యెషయా 7:14 హెబ్రీలో అల్మా అని ఉందని అన్నారు. అల్మా అంటే కన్యక కాదని అన్నారు. కుమార్ రాజా వారు. కాదు కన్యక అని హెబ్రీ, క్యాథలిక్, ప్రొటెస్టంట్ బైబిళ్ళ ద్వారా క్రిందటి పత్రికలో మీకు చూపించాను. ఇప్పుడు కూడా చూడండి. అల్మా అంటే కన్యక అని మాత్రమే అర్థమని ఈ క్రింది వచనములు తెలియపర్చుచున్నవి చూడండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | ఆది 24:43 | అల్మా | The virgin | చిన్నది | చిన్నదానితో |
| 2. | నిర్గమ 2:8 | అల్మా | The maid | బాలిక | చిన్నది |
| 3. | కీర్తనలు 68:25 | అల్మా | The Damsels | యువతులు | కన్యకలు |
| 4. | సామెతలు 30:19 | అల్మా | A mid | యువతి | కన్యక |
| 5. | ప॥గీ 1:3 | అల్మా | The virgin | యువతులు | కన్యకలు |
| 6. | ప॥గీ 6:8 | అల్మా | virgins | యువతులు | కన్యకలు |
| 7. | యెషయా 7:14 | అల్మా | A virgin | యువతి | కన్యక |

దానికి కౌంటర్‌గా కుమార్ రాజాగారు వ్రాసిన లెటర్ మీరే చూడండి.

**from Kumar Raja**<shema_yahuda@yahoo.com>

hide details Dec25(4 days ago)

reply-to shema_yahuda@yahoo.com

**to "Bro.Isaac E. Kusuma"** <isaacekusuma@gmail.com>

date Dec 25, 2008 2:26PM

subject Re: Hellow...Where are you?

if u say that ALMAH means virgin then what is the meaning of BETHULA in hebrew. in isaiah 62:5 the word virgin has been translated from the BETHULA. and also in gen 24:16. check this first. if isia 7:14 is almah then why it is not writtened the same text word in 62:5 and gen 24"16?. in greek it was translated as parthenos. there is no greek words to translate for both almah and bethula. so find it. virgin means a young woman who doesnt have any physical contact with any men. explain in ur magazine to whom the isaiah 7:14 belongs to?

పై ఏడు రిఫరెన్సులకి ఖంగుతిన్న కుమార్ రాజావారు (ఊసరవెల్లిలా) రంగుమార్చి బెతులా అంటున్నారు. ఇప్పుడు అర్థమవుతుంది గదా! ఎవరు జంప్ (కప్పదాట్లు దాటుతున్నారో?) చేస్తున్నారో? మీరేదో చెప్పేస్తే మేము మీ విశ్వాసులవలె వాక్యంలో చూసుకోకుండా, నిర్ధారించుకోకుండా ఎవరినీ నమ్మము. గనుకనే మీరు చెప్పినది తప్పు అని ఋజువు చేస్తున్నాము. బెతులా అని అనిలా, అల్మా కన్యక అనేనండి. చూడండి ఈ 50 రిఫరెన్సులు. అది కేవలం ఒక పర్యాయపదం. ప్రపంచంలో ఎవరినైనా ఋజువు చేయమని సవాల్ విసిరిన పెద్దమనిషి, తన మాటకు ఎక్కడ కట్టుబడి ఉన్నాడు? అతడు పత్రికలో వ్రాసిన మాటలకు - ఇప్పుడు ఇ-మెయిల్‌లో వ్రాసిన లెటరుకు ఏమైనా సంబంధం ఉందంటారా? పాఠకులైన మీరే పరీక్షించుకోండి. బెతులా అనినా కన్యక అని మాత్రమే అర్థమని ఈ క్రింది 50 వచనములు తెలియపర్చుచున్నవి:

| | తోరా రిఫరెన్సులు | హెబ్రీ | ఇంగ్లీషు | RCMబైబిల్ | ప్రొటెస్టెంట్ బైబిల్ |
|---|---|---|---|---|---|
| 1. | ఆది 24:16 | బెతులా | A virgin | కన్య | కన్యక |
| 2. | నిర్గమ 22:16 | బెతులా | A maid | కన్య | కన్యక |
| 3. | నిర్గమ 22:17 | బెతులా | Virgins | కన్య | కన్యక |
| 4. | లేవీ 21:3 | బెతులా | A virgin | పెళ్లికాని | కన్యక |
| 5. | లేవీ 21:14 | బెతులా | A virgin | వనిత | కన్యక |
| 6. | ద్వితీ 22:19 | బెతులా | A virgin | యువతి | కన్యక |
| 7. | ద్వితీ 22:23 | బెతులా | Virgin | స్త్రీ | కన్యక |
| 8. | ద్వితీ 22:28 | బెతులా | Virgin | కన్య | కన్యక |
| 9. | ద్వితీ 32:25 | బెతులా | Virgin | యువతులు | కన్యక |
| 10. | న్యాయాధి 19:24 | బెతులా | A maiden | కన్నె | కన్యక |
| 11. | న్యాయాధి 21:12 | బెతులా | Virgins | కన్నెలు | కన్యకలైన |
| 12. | 2 సమూయేలు 13:2 | బెతులా | A virgin | కన్య | కన్యక |
| 13. | 2 సమూయేలు 13:18 | బెతులా | Virgins | కన్యలు | కన్యకలైన |
| 14. | 1 రాజులు 1:2 | బెతులా | Virgin | పడుచు | చిన్నదాని |
| 15. | 2 రాజులు 19:21 | బెతులా | The virgin | ఓయి/యెరూషలేము | కన్యక |
| 16. | 2 కొరింథీ 36:17 | బెతులా | Maiden | యువతులు | యువతులు |
| 17. | ప్రసంగి 2:2 | బెతులా | Virgins | కన్నెలు | కన్యకలు |
| 18. | ప్రసంగి 2:3 | బెతులా | Virgins | కన్నెలు | కన్యకలు |
| 19. | ప్రసంగి 2:17 | బెతులా | The virgin | యువతులు | కన్యకలందు |
| 20. | ప్రసంగి 2:19 | బెతులా | Virgins | యువతులు | కన్యకలు |
| 21. | యోబు 31:1 | బెతులా | A maid | యువతి | కన్యకలు |
| 22. | కీర్తనలు 45:14 | బెతులా | The virgins | రాజకుమారి | కన్యకలు |
| 23. | కీర్తనలు 78:63 | బెతులా | Maidens | యువతులు | కన్యకలకు |
| 24. | కీర్తనలు 148:12 | బెతులా | Maidens | యువతి | కన్యలు |
| 25. | యెషయా 23:12 | బెతులా | Virgins | కుమార్తె | కన్యకలను |
| 26. | యెషయా 23:12 | బెతులా | Virgin | నగరమా | కన్యక |
| 27. | యెషయా 37:22 | బెతులా | The virgin | కన్య | కన్యక |
| 28. | యెషయా 47:1 | బెతులా | O virgin | కుమారి | కన్యక |
| 29. | యెషయా 62:5 | బెతులా | A virgin | కన్య | కన్యకను |
| 30. | యిర్మియా 14:17 | బెతులా | A maid | యువతి | కన్యక |
| 31. | యిర్మియా 14:17 | బెతులా | The virgin | కుమార్తెలు | కన్యక |
| 32. | యిర్మియా 18:13 | బెతులా | The virgin | ఇశ్రాయేలీయులు | కన్యక |
| 33. | యిర్మియా 31:4 | బెతులా | O virgin | ఇశ్రాయేలీయులు | కన్యక |
| 34. | యిర్మియా 31:13 | బెతులా | The virgin | యువతులు | కన్యకలు |
| 35. | యిర్మియా 31:21 | బెతులా | O virgin | ఇశ్రాయేలీయులు | కుమారి |
| 36. | యిర్మియా 46:11 | బెతులా | O virgin | జనులారా | కన్యక |
| 13. | 2 సమూయేలు 13:18 | బెతులా | O virgin | కన్యలు | కన్యకలైన |
| 37. | యిర్మియా 51:22 | బెతులా | The maid | బాలిక | కన్యకలను |
| 38. | విలాప 1:4 | బెతులా | Virgins | యువతులు | కన్యకలు |
| 39. | విలాప 1:15 | బెతులా | The virgin | యువతులు | కన్యక |
| 40. | విలాప 1:18 | బెతులా | My virgins | యువతి | కన్యకలు |
| 41. | విలాప 2:10 | బెతులా | The virgins | యువతులు | కన్యకలు |
| 42. | విలాప 2:13 | బెతులా | O virgin | కుమారి | కన్యక |
| 43. | విలాప 2:21 | బెతులా | My virgins | యువతి | కన్యకలు |
| 44. | విలాప 5:11 | బెతులా | The maids | కన్నెలు | కన్యకలను |
| 45. | యెహెజ్కేలు 9:6 | బెతులా | Maids | యువతులు | కన్యకలను |
| 46. | యెహెజ్కేలు 44:22 | బెతులా | Maidens | కన్యలు | కన్యకలనై |
| 47. | యోవేలు 1:8 | బెతులా | A virgin | వధువు | యౌవనురాలు |
| 48. | ఆమోసు 5:2 | బెతులా | The virgin | కన్య | కన్యకైన |
| 49. | ఆమోసు 8:13 | బెతులా | virgins | యువతి | కన్యకలు |
| 50 | జెకర్యా 9:17 | బెతులా | The maids | యువతి | యౌవన స్త్రీలు |

1. పరిశుద్ధ లేఖనములు: మత్తయి1:23 యువతి (ఫుట్‌నోట్ : పెండ్లికాని కన్య)
2. పవిత్ర గ్రంథము : యెషయా 7:14 కన్య మత్తయి 1:23 కన్య

**3. అధ్యయన బైబిలు :** యెషయా 7:14 కన్యక మత్తయి 1:23 కన్యక

27 పుస్తకాలలో తప్పులున్నాయనుట మంచిది కాదు. అట్లైనచో మీ 39 పుస్తకములలో మెస్సీయను గూర్చిన ప్రవచనములు ఎన్ని ఉన్నవో లిస్ట్ మాకు పంపించండి. మా పత్రిక సైజు పెద్దది గనుక వాటిని మీరు పంపినట్లే ప్రచురిస్తాము. అందులోనుండే మీరు యషువను మెస్సీయగా ఎందుకు నమ్మవలసివస్తుందో ఋజువు పరుస్తాము. మీ వ్రాతలనుబట్టి, మీరు నేర్చుకొనిన బోధను బట్టి చూస్తుంటే మీకు కొన్ని విషయములు మాత్రమే తెలుసు గాని మెస్సీయను గూర్చి అన్ని విషయములూ మీకు తెలియవని అర్థం అవుతుంది. మీ రబ్బీలు వారి పుస్తకాలలో మెస్సీయను గూర్చి 348 ప్రవచనాలున్నట్లు వ్రాసారు. యషువను మెస్సీయ కాదు అనేది మీ మెయిన్ బోధ గనుక మీరే మెస్సీయకు సంబంధించిన ప్రవచనముల లిస్ట్ పంపించవలసిఉంది. అటులనే మీరు వ్రాసిన 70 వారములు సుద్దతప్పు మీరు తోరాలో (ధర్మశాస్త్రము) చాలా అగ్రగణ్యులుగా మాట్లాడుచున్నారు. గనుక ఆదాము నుండి మలాకీ వరకు గల టైమ్‌లైన్ ఒకటి పంపండి. చాలా సింపుల్‌గా మన సమస్య పరిష్కారం అయ్యిపోతాది. మీ సబ్జెక్ట్‌కి సంబంధించిన వివరాలన్నీ మా దగ్గర ఉన్నాయి. కాని మా సమాధానములు మీకు సంతృప్తికరంగా ఉండవు. గనుక మీరు చూసించిన రిఫరెన్సుల్లో నుండే మీ సందేహములను తీర్చగలం. అది మీకూ మాకూ పాఠకులకు కూడా చాలా అవసరం.

సహో॥ కుమార్ రాజా గార్కి నా వ్యక్తిగత జవాబు :- మీరు మా ఇంటికి వచ్చేవరకూ మీ బోధగూర్చి నాకు తెలియదు. మీరు యషువ మెస్సీయను నమ్మిన సహోదరులనే "సహోదరులతో పోరాడను సాతానుతోనే నా పోరాటము" అన్నాను. కాని మీరు యషువను మెస్సీయగా నమ్మని వారని తెలిసిన తర్వాత మీ బోధను నేను 100% వ్యతిరేకిస్తున్నాను. అయినా సహోదరులని ఎందుకు వ్రాస్తున్నానో తెలుసా? కయీను – హేబెలు సహోదరులు: యాకోబు-ఏశావు సహోదరులు: ఇస్సాకు – ఇష్మాయేలు సహోదరులు: ఒకే తండ్రి బిడ్డలు. అలాగే మనమూ సహోదరులమే. అయిననూ మీ బోధను నేను వ్యతిరేకిస్తున్నాను.

సత్యమునకు – అసత్యమునకు వివాదం జరిగినపుడు అసత్యసంబంధులు ఉద్రేకపరులై దేహంపై దాడిచేస్తారని మా 66 పుస్తకాలు చెప్తున్నాయి. అవి మీ 39 పుస్తకాలలో కూడా చూడవచ్చు. అందుకే గదా! ప్రవక్తలను చంపేవారు, శిక్షించేవారు, హింసిచేవారు, బైబిల్లో భక్తులు కొట్టించుకున్నారు గాని ఎవర్నీ కొట్టలేదు. ఒక వ్యక్తిని కొట్టాలని గాని లేక వేరేగా బాధించాలని గాని ఆలోచిస్తే అది సాతాను ప్రేరేపణ అవుతుంది. వెలుగు ఖండించక మానదు అది చీకటిలో జీవించేవారికి అభ్యంతరం గనుక వెలుగును ఎవరూ ఇష్టపడరు. పైగా దానిని ఆర్పివేయడానికి ప్రయత్నిస్తారు. అనుభవం పాఠాలు నేర్పుతాయి గనుక ఎవరి జాగ్రత్తలలో, ఎవరి హద్దులలో వారు ఉండాలి, ఉంటారు. సహోదరుడా! పత్రిక రిజిస్ట్రేషన్ అవ్వకుండా పేరుపెట్టిగాని వేరే విధంగా గాని ఎవరిమీదైనా ఏమైనా వ్రాసినా, ఎవరి విశ్వాసమునైనా కించపరచినా వారు కేస్ వేస్తే చాలా ప్రమాదంలో చిక్కుకోవలసివస్తాదని సహోదరునిగా ఆ బాధ నేను అనుభవించి మీకు చెప్పాను. కాని మీరు దానిని వక్రీకరించుకున్నారు. మంచి చెప్పినా చెడు ఎదురయ్యే రోజులలో ఉన్నాం. నేను మాత్రం వ్రాసేది బోధవరకే: మీ వ్యక్తిగత విషయాలు నాకు అనవసరం. మీ బోధను మేము అంగీకరించం. మా బోధనుగూర్చి ఎవరు తప్పుగా వ్రాసినా, వారికి మేము వాక్యము ద్వారా సమాధానం వ్రాసి వదిలేస్తాం అంతే.

మాట్లాడితే ఆర్.సి.యమ్. బైబిల్ అంటున్నారు. ఒక్కసారి ఈ వచనాలు చూడండి.

లూకా 1:27: ఆ దేవదూత దావీదు వంశస్థుడగు యోసేపు వివాహము చేయబడి కన్యక యొద్దకు పంపబడెను. ఆమె పేరు మరియమ్మ (వివాహము చేయబడినదా? ప్రధానము చేయబడినదా?)

మత్తయి 1:18: యేసుక్రీస్తు పుట్టుక రీతి ఎట్టిదని ఆయన తల్లియైన మరియమ్మకు యోసేపుతో వివాహమైనది (వివాహం అయ్యిందా? ప్రధానం చేయబడిందా?)

యెషయా 7:14 అనేక ఇంగ్లీషు బైబిళ్ళలో a virgin shall conceive (కన్యక గర్భము ధరించును) అని భవిష్యత్తులో జరగబోయే దానిని గూర్చి చెపుతుంది. అంతేగాని అక్కడ యెషయా భార్య గురించి కాదు. యెషయా భార్యకి ఎంతమంది పిల్లలున్నారు అని అడిగితే మీరు చెప్పగలరా? యెషయా 8:18లో "ఇదిగో నేనును, యావె నాకిచ్చిన పిల్లలును" అంటున్నాడు గదా! యెషయాకి ఎంత ఎంతమంది పిల్లలు?

ప్రవచనాలు అపార్థాలు అంటూ యెషయా 7:14, మీకా 5:2, హోషేయ 11:1, యిర్మియా 31:15, కీర్తనలు 2: మొ॥గు కొన్ని తీసుకొని అవి అసలు ప్రవచనాలే కావని మీ వాదము, బోధ. అందుకే మీ దృష్టిలో ఏవి మెస్సీయాకు సంబంధించిన ప్రవచనములో మీరు నమ్మిన 39 పుస్తకాలలో చూపిస్తే, దాంట్లోంచే మీ తప్పుడు బోధను మేము వివరించి చెప్పగలము. అది ఇద్దరికీ చాలా సులభమైన మార్గము.

యెషయా 7:14లో మీరు ఫెయిల్ అయ్యారు. అది స్త్రీ కాదని తేలిపోయింది. మేము చూపిన 7+50=57 వచనాలలో అది కన్యక (అల్మా అనినా, బెతులా అనినా కన్యక అని ఋజువులు చూపాము) అని తేలిపోయింది. గనుక అక్కడ మీరు బోధిస్తుంది అబద్దమని ఋజువు అయ్యింది. మీ అబద్దమును కవర్ చేసుకోవడానికి హెబ్రీ బైబిల్ అన్నారు. కాని హెబ్రీలోను కన్యక అనే ఉంది.

మీకా 5:2లో ఏలబోవువాడు. నిజమే ఆయన ఏలుచూనే ఉన్నాడు. మెస్సీయ ఇప్పుడు ఎక్కడున్నాడు? ఏమిచేస్తున్నాడో మీకు అర్థం కావాలంటే 27 పుస్తకాలలోనే ఉన్నాడు. కళ్ళు తెరిచి చదువుకోండి. ఎందుకు చనిపోవలసివచ్చిందో మీకు అర్థం కావాలంటే "మెస్సీయను గూర్చిన పూర్తి ప్రవచనాలు ముందు మీరు మాకు పంపాలి" వాటిలోనుండే ఆయన ఎందుకు చనిపోయాడో వివరంగా చెప్తాము. దానియేలు 9:27 దగ్గర మీరు అబద్దపు వ్రాతలు వ్రాసారు. ఎందుకంటే మెస్సీయ అర్థవారమున (అంటే 70వ వారమున) బలిని నైవేద్యమును నిలిపివేయాలి. అది ఎలా జరిగిందో మేమేగదా మీకు చెప్పాలి. యూదుల మోసపు బోధలలో హఫ్తారా చదివేటప్పుడు యెషయా 53వ అధ్యాయం ఎందుకు తీసివేసి చదువుతున్నారో మీకు తెలుసా? అదీ చూద్దాం.

హోషేయ 11:1 లో ఇశ్రాయేలునే కుమారుడని ఐగుప్తునుండి పిలవడం ఏమిటి? మెస్సీయను కుమారుడని ఐగుప్తునుండి పిలవలేదా? చదవండి మత్తయి 2:13-15, మీకు బైబిల్ టైపాలజీ తెలుసా? యోసేపు, మోషే, ఇస్సాకు, బోయజు మొ॥లగు వారి జీవితాలలోనూ జరిగాయి. అప్పుడు వాళ్ళ జీవితాలలో జరగడమే కాదు. 2000 సం॥ల క్రిందట మెస్సీయ జీవితంలో జరగడాన్కి అవి ముంగుర్తులుగా ఉన్నవి. మోషే వంటి ప్రవక్త అన్నప్పుడు మోషే జీవితంలో జరిగిన సన్నివేశములు మెస్సీయ జీవితంలో జరగనవసరంలేదా? గనుక మీరేదో ప్రపంచానికే మేధావులమనే భ్రమలోపడి తప్పుడు వ్రాతలు వ్రాయకండి. కుమారుడు అంటే ఇశ్రాయేలీయులనే కుమారుడంటున్నారు. మెస్సీయకు ప్రవచనంగా మీరు చూపిన ఆది 49:8,9 వచనాల్లో " నాకుమారుడా" అనేమాట మెస్సీయకు ఎలా వర్తిస్తుంది? మీరు వ్రాసే వ్రాతలలో తప్పులు పట్టడం మాకు చేతనవ్వదా? వీటికి సమాధానం ఏమిటి? మేము వాక్యం చూపిస్తే దానికి ఏవేవో కథలు అల్లుతున్నారు. అందుకే మీరే మెస్సీయకు సంబంధించిన ప్రవచనములు చూపించండి. అప్పుడు మీరు చూపించే రిఫరెన్సుల నుండే మిమ్మును నోరు ఎత్తనివ్వకుండా చేయగలము.

70 వారాల గురించి 70 థియరీలు ఉన్నాయా? అందులో మీరు చెప్పేది ఎన్నో థియరీ? మీరు చెప్పింది తల –తోక లేని థియరీ. అందుకే మీరు ఆదాము దగ్గరనుండి మలాకీ వరకూ గల టైమ్‌లైన్ యివ్వాలి. మీ దగ్గర లేకపోతే నా దగ్గర ఉంది., మీరు చూపించిన సం॥రాలు అన్నీ అబద్దపు లెక్కలు. 39 పుస్తకాలే సత్యము అని గోల చేస్తున్న మీకు ఏ పుస్తకాలలో ఎన్నో తప్పులున్నాయి. చూపించమంటారా? మీరు సరిదిద్దగలరా? లేక సరిదిద్దించగలరా?

చెప్పండి చూద్దాం. అయితే ఈ క్రింది ఆరింటికి జవాబు చెప్పండి.

1. 2 సమూ 24:1× 1 దిన 21:1 =యావెయా/ సాతానా?
2. సమూ 24:13×1 దిన 21:12 = కరువు 7 సం॥లా /3 సం॥లా?
3. 2 దిన 36:9 ×2 రాజులు 24:8 = 8 సం॥రాలా?/ 18 సం॥రాలా?
4. 2 సమూ 10:18×1 దిన 19:18 =700 కాల్బలమా / 7000 కాల్బలమా?
5. 1 రాజులు 7:26 ×2 దిన 4:5 = 9 గరిశెలా / 30 పుట్లా
6. 2 దిన 9:25×1 రాజులు 4:26 =4 వేల శాలలా / 40 వేల శాలలా?

27 పుస్తకాలల్లోనే అవకతవకలు అని గోలచేస్తున్నారు కదా! మరి 39 పుస్తకాలలో ఉన్న అవకతవకల సంగతేమిటి? ఇంకా చాలా ఉన్నాయి చూపిస్తాను. మీరు హెబ్రీ పండితులుగదా! హెబ్రీ బైబిలు నుండి చెప్పండి సమాధానం. ఒకతను 100 వాక్యాలు తోరాకి పొంతనలేనివి వ్రాసాడు. అవి మీ తోరాలోనే ఉన్నాయి. వాటికి సమాధానం చెప్పగలరా? సున్నతిలేనివాడు అన్యుడు అంటరానివాడు, నరకపాత్రుడు అని వ్రాసారే! మరి అలాంటివాళ్ళ యింట్లో ఆతిథ్యం తినడం ఏమవుతుంది? అంటే తిండి దొరికే సరికి ఏశావుల్లా మారిపోతారన్నమాట. మీరు కట్టింది సునగోగా? మేము కట్టింది సమాధా? మాది దొరల సొమ్మంటారు. మరి మీ సొమ్మెవరిది? ఎవరి సొమ్ముతో మీరు సునగోరు కట్టారు? చూడండి సహోదరుల్లారా! నాకు ఇండియాలోనే కాదు ఇంటర్నేషనల్‌గా గొఱ్ఱెలు ఉన్నాయి. నాకు సొమ్ములు ఎక్కడనుండయినా వస్తాయి. అవి నా బోధ విన్నవారు లేక నాకులా బోధించే నా సహోదరులు పంపే సొమ్ము. ఆ సొమ్ము ఎంగిలి, అశుద్ధము, దాసత్వము అని మీరనుకుంటే మీరు నా యింటికి వచ్చి తిన్నది అదే అవుతుంది. గనుక ఇంగిత జ్ఞానము (Common Sense) లేని వ్రాతలు వ్రాయకండి. పరిశుద్ధనామము ప్రకటిస్తున్నామంటూ పనికిమాలిన మాటలు వ్రాస్తున్నారు. మీరు బోధించే బోధకు తలయేదో తోక ఏదో కూడా తెలియదు. కొంచెం నేర్చుకునేసరికి ఇక ప్రపంచంలో ఎవరూ మాకు సాటిరారు అన్నట్లు ప్రవర్తించకండి. మీ స్వనీతిని వదిలి పరమతండ్రి నీతిని వెదకడం నేర్చుకోండి. మూర్ఖుడా అని వ్రాస్తున్నారు. అదేమాట నేను వ్రాస్తే మీరు ఏమంటారు? అంటే మీకు పెద్ద – చిన్న గౌరవం తెలియదన్నమాట. ఇదేనా మీ తోరా మీకు నేర్పింది? తోరాలో యిలాగే ఉందా? (చదవండి ఈ వాక్యం లేవీ 19:32) ముందు వినయం, విధేయత నేర్చుకోండి. అలాంటి పనికిమాలిన మాటలు ఇంకొకసారి వ్రాస్తే మీ రిజిస్ట్రేషన్ లేని పత్రికను D.P.R.O (District Public Relations Officer) విజయవాడ వారు మీ పత్రికను మూయించి వేస్తారు. రిజిస్ట్రేషన్ లేకుండా పత్రికను నడిపితే ఏమవుతుందో ఎవరినైనా లాయర్‌ను అడిగి తెలుసుకోండి. దానిని ILLEGAL అంటారు. ధర్మశాస్త్రం ప్రకారం నడిచేవారు ILLEGAL పనులు చేయకూడదు. అది పరమతండ్రికే అసహ్యం. అసలు మీలో పరమతండ్రి సేవకులకున్న లక్షణాలు మచ్చుకైనా కనపడడంలేదు. గాలికి తిగుతున్నట్లు ఎందుకు తిరుగుతున్నారో మీకే తెలియకున్నది.

అడగండి జవాబు చెప్తాను అని వ్రాసారు గదా! అడుగుతున్నాం. చెప్పండి

**1. మీ సలహాలు, విమర్శలు, ప్రశ్నలు వ్రాయండి. సమాధానమిస్తాను. సందేహముంటే అడగండి. చెబుతా! దీపవృక్షం 2008 2. కాబట్టి మీ సందేహములు, సద్విమర్శలు వ్రాయండి దీపవృక్షం 2008 4వ పేజీ ఒక్కసారి మీరు వ్రాసిన వ్రాతలు చూడండి. ముందు మాటమీద నిలబడడం నేర్చుకోండి**

యెషయా 53వ అధ్యాయమంతా మెస్సీయను గూర్చి ప్రకటింపబడినది. అయితే లేఖనములెరుగని యూదులు అది ఇశ్రాయేలు జనాంగమునకు / దేశమునకు మాత్రమే అని వక్రీకరిస్తారు. ఎక్కడెక్కడ మెస్సీయకు సంబంధించిన ప్రవచనములున్నవో అక్కడ వాటికి వారు తప్పుడు అర్థములు చెప్పడానికి చాలా ప్రయాసపడతారు. కాని వారి అర్థములు / వ్యాఖ్యానములు లేఖనములకు సరిపోవు. ఔట్‌లైన్‌గా 53వ అధ్యాయంలోని మెస్సీయ ప్రవచనములు యషువ జీవితమునకు ఎలా సరిపడినవో యిపుడు చూద్దాం !

| | | | |
|---|---|---|---|
| 1. | యెషయా 53:1 | తెలియజేసిన సమాచారం నమ్మకపోవడం | యోహాను 12:37-43 |
| 2. | యెషయా 53:1 | యావె బహువు అంటే యావె మాత్రమే | యెషయా 59:14-16 |
| 3. | యెషయా 53:2 | యషువ పెరిగిన స్థితి | లూకా 2:7, పిలిప్పీ 2:7-8 |
| 4. | యెషయా 53:3 | యషువ తృణీకరించబడుట | లూకా 4:28 |
| 5. | యెషయా 53:3 | యషువ విసర్జింపబడుట | మత్తయి 27:21-23 |
| 6. | యెషయా 53:3 | యషువ వ్యసనాక్రాంతుడుగా | లూకా 19:41,42 |
| 7. | యెషయా 53:3 | మనుష్యుడు చూడనొల్లనివాడుగా | మార్కు 14:50-52 |
| 8. | యెషయా 53:4 | రోగులను బాగుచేసే పరిచర్య | లూకా 6:17-19 |
| 9. | యెషయా 53:4 | వ్యసనములను సహించువానిగా | 1పేతురు 2:24 |
| 10. | యెషయా 53:4 | మొత్తబడిన వానివలె ఉండుట | మత్తయి 27:41,42 |
| 11. | యెషయా 53:5 | మానవపాపముల నిమిత్తం గాయపర్చబడుట | లూకా 23:33 |
| 12. | యెషయా 53:5 | దోషములనుబట్టి నలుగగొట్టబడుట | మత్తయి 27:26 |
| 13. | యెషయా 53:5 | సమాధానార్థమైన శిక్ష అనుభవించుట | కొలస్సీ 1:20 |
| 14. | యెషయా 53:5 | మన స్వస్థత నిమిత్తమై యషువ పొందిన దెబ్బలు | 1 పేతురు 2:24 |
| 15. | యెషయా 53:6 | అందరి దోషము యషువ భరించుట | గలతీ 1:4, 1యోహాను4:10 |
| 16. | యెషయా 53:7 | బాధింపడి దౌర్జన్యము నొందుట | మత్తయి 27:27-31 |
| 17. | యెషయా 53:7 | బాధింపబడుతూ నోరు తెరవకుండుట | మత్తయి 27:12-14 |
| 18. | యెషయా 53:7 | వధకు తేబడిన గొఱ్ఱెపిల్ల | యోహాను 1:29 |
| 19. | యెషయా 53:8 | అన్యాయపు తీర్పు నొందుట | మత్తయి 26:47, 27:31 |
| 20. | యెషయా 53:8 | అన్యాయపు తీర్పు నొందుట | యోహాను 18:13-22 |
| 21. | యెషయా 53:8 | యషువ చంపబడుట | మత్తయి 27:35 |
| 22. | యెషయా 53:8 | జనుల అతిక్రమముల కొరకు చనిపోవుట | 1 యోహాను 2:2 |
| 23. | యెషయా 53:9 | భక్తిహీనులతో యషువకు సమాధి | మత్తయి 27:57 |
| 24. | యెషయా 53:9 | ధనవంతుని యొద్ద ఉంచబడుట | మత్తయి 27:57 |

| | | | |
|---|---|---|---|
| 25. | యెషయా 53:9 | అన్యాయము లేనివాడు | మార్కు 15:3 |
| 26. | యెషయా 53:9 | ఆయన నోట కపటము లేదు | యోహాను 18:38 |
| 27. | యెషయా 53:10 | మానవుని పట్ల యావె చిత్తము నెరవేరుట | యోహాను 18:11 |
| 28. | యెషయా 53:10 | అపరాధ పరిహారార్థ బలి అవ్వుట | మత్తయి 20:28 |
| 29. | యెషయా 53:10 | తిరిగి లేచి దీర్ఘాయుష్మంతుడగుట | మార్కు 16:16 |
| 30. | యెషయా 53:10 | యషువ అభివృద్ధి నొందుట | యోహాను 17:1-5 |
| 31. | యెషయా 53:11 | యావె సంతోషపడుట | యోహాను 12:27 |
| 32. | యెషయా 53:11 | ఎలోహీం సేవకునిగా కనిపించుట | రోమా 5:18-19 |
| 33. | యెషయా 53:11 | మనుష్యులను నిర్దోషులుగా చేయుట | రోమా 5:8-9 |
| 34. | యెషయా 53:11 | జనుల దోషములను భరించినవాడు | హెబ్రీ 9:28 |
| 35. | యెషయా 53:12 | బలినిబట్టి ఆయనను హెచ్చించుట | మత్తయి 28:18 |
| 36. | యెషయా 53:12 | జనుల కోసం ప్రాణం ధారబోసినవాడు | లూకా 23:46 |
| 37. | యెషయా 53:12 | అతిక్రమకారులలో ఒకడుగా ఎంచబడెను | లూకా 23:32 |
| 38. | యెషయా 53:12 | ప్రాణము ధారబోసెను | 1 యోహాను 2:2 |
| 39. | యెషయా 53:12 | అనేకుల పాపములను భరించినవాడు | 2 కొరింథీ 5:21 |
| 40. | యెషయా 53:12 | తిరుగుబాటుదారుల గూర్చి విజ్ఞాపన చేసినవాడు | లూకా 23:34 |

ఇది యెషయా 53వ అధ్యాయంలోని సత్యము అందుకే ఈ సత్యమును బయటకు రానివ్వకుండా కప్పిపుచ్చుట కొరకే యూదులు వారు చదివే **హఫ్తార** లో యెషయా 53వ అధ్యాయం తొలగించివేసినారు.

యెషయా 53:10 లో అపరాధ పరిహారార్థబలి అనేమాట హెబ్రీలో లేదని ఒకతను అన్నాడు. ఏ హెబ్రీ బైబిల్లో లేదో నాకు ప్రూఫ్ ఫోటోస్టాట్ తీసి యివ్వమని అడిగాను. ప్రూఫ్ అతని దగ్గర లేదట. నీకు ఆ విషయం ఎవరు చెప్పారో వారి దగ్గరకు వెళ్లి ప్రూఫ్ తీసుకొచ్చి మాట్లాడమన్నాను. యెషయా 53:10లో అపరాధ పరిహార్థబలి అనే మాట ASHAM అని ఉంది. అది 49 సార్లు తోరాలో వ్రాయబడింది. గనుక మీకు ప్రూఫ్ కావాలంటే ఇంటర్‌నెట్ లోని మా డిస్‌కషన్ ఫోరంలోకి వెళ్లి చూసుకోవచ్చును. ఎవరో ఏదో చెబితే నమ్మడం కాదు. దాని ఆధారాలు చూసి, చూసాక కూడా దానిని ఒకటికి రెండుసార్లు పరిశీలించి నమ్మవలసి ఉంది. వాక్యము సత్యమే గాని వాక్యానికి వ్యాఖ్యానం చేసేవారు + వారు చేసే వ్యాఖ్యానము కరెక్టు కాదు. అది విశ్వాసులు గ్రహించాలి. అంతేగాని గుడ్డిగా నమ్మి గుడ్డివారై ఎదుటివారిని గుడ్డివారిగా చేయడాన్ని ప్రయత్నించకూడదు.

ఇదే సిద్ధాంతాన్ని నమ్మిన ఇంకొకతను **అల్మా**అంటే పెండ్లి అయిన స్త్రీయే అని మోటుగా ఘాటుగా వాదించడం మొదలెట్టాడు. ఈ తప్పుడు సిద్ధాంతమును నమ్మిన వీరి పితరులు మన అపోస్తలులతో కూడా విశేష వివాదము తర్కము పెట్టుకున్నారని (అ॥కార్య 15:2) మనకు వివరిస్తుంది. గనుక డిబేట్స్ అంటే వీరికి చాలా యిష్టం.

సరే, నీవన్నట్లు **అల్మా** అంటే పెండ్లి అయిన స్త్రీ (యువతి)అనే అనుకుందాం. ఈ మాట హెబ్రీ బైబిల్లో ఎన్నిసార్లు ఉందో నీకు తెలుసా? 7సార్లు ఉంది (ఆది 24:43, నిర్గమ 2:8, కీర్తనలు 68:25, సామెతలు 30:19, ప॥గీ 1:3, 6:8, యెషయా 7:14) ఇప్పుడు చూడు ఆది 24:43లోని ఈ అల్మా ఎవరు? రిబ్కా. అయితే రిబ్కా పెండ్లి అయిన యువతా? అంటే పెండ్లి అయిన రిబ్కాను ఎలియాజరు వచ్చి ఇస్సాకుకు పెండ్లి చేయడాన్ని (రెండవ పెండ్లి చేయడానికి) తీసుకెళ్తున్నాడంటావా? చెప్పు దీనికి సమాధానం అంటే ఇంకేముంది? ఇలా ఉంటాయి ఈ చచ్చు -పుచ్చు బోధకుల వ్యాఖ్యానాలు. వీళ్ళ తప్పుడు బోధను అమాయక విశ్వాసులు, వాక్యజ్ఞానం లేనివారు విని మోసపోతూ ఉంటారు. వాస్తవానికి వారు వీరు చెప్పిన మాటలను వాక్యంలో పరిశీలించరు. అందుకే మోసపోతున్నారు. వాళ్లను మోసం చేసి వీళ్ళు క్యాష్ చేసుకుంటున్నారు. గనుక సహోదరులారా! యిలాంటి తప్పుడు బోధలు / బోధకుల విషయమై జాగ్రత్తగా ఉండండి.

నిబంధన అనేది రక్తముతో ముడిపడి ఉన్న సంగతి తెలియని బోధకులు, నిబంధన అంటే ధర్మవిధులు హృదయం మీద వ్రాయడం అని వంకర వ్యాఖ్యానాలు చేస్తున్నారు. చూడండి, చదవండి నిర్గమ 24:4-11. యావె మీతో చేసిన నిబంధన రక్తము ఇదే అని మోషే చెప్తున్నాడు. ఇదే విషయాన్ని క్రొత్త నిబంధనకు మధ్యవర్తియైన యషువ మెస్సీయ పాపక్షమాపణ కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము అంటూ మోషేవలె ప్రజల పాపములు ప్రక్షాళన కోసం రక్త ప్రోక్షణ చేస్తున్నాడు. మత్తయి 26:28, మార్కు 14:24, లూకా 22:20, 1కొరింథీ 11:25, 2కొరింథీ 11:25, 3:6, హెబ్రీ 9:11-22. రక్తము చిందింపకుండా పాపక్షమాపణ కలుగదని తోరా చెప్తుంటే, ప్రార్థన చేసుకుంటే పాపాలు క్షమించివేయబడతాయని సాతాను బోధచేస్తున్నారు. బలిలేకుండా పాపక్షమాపణ లేదు. రానున్న సంచికలలో "రక్షణ - రక్తం" చదవండి. ఎదుటివారిని మోసగించడాన్ని 27 పుస్తకాలలో వాక్యాలు వ్రాస్తారు కాని అవి వారు నమ్మరట. చూడండి వాళ్ళ నక్కజిత్తుల బోధ. గనుక సహోదరులారా! వాళ్ళబోధలు విని మీరు నరకపాత్రులు కావద్దు.

వెనుకటికి ఎవడో మోసగాడు రోల్డ్‌గోల్డ్ చైనుని బంగారపు చైను అంటూ మోసగించడం మొదలెట్టాడట. దాని తళతళలు చూసిన చాలామంది నిజంగా బంగారపు చైను అనుకున్నారట. అది గోల్డ్ లేక రోల్డ్ గోల్డ్ తేల్చవలసింది కంసాలివాడు, (యిర్మియా 6:27-30). అదే విధంగా ఏ సిద్ధాంతాన్నైనా తేల్చవలసింది వాక్యము.

ఉదా: చూడండి, యోవేలు 2:28-32 ఈ ప్రవచనము అ॥కార్య 2:17-21 పెంతెకోస్తు దినమున నెరవేర్చబడింది. కాని మీరు తోరాలో చూస్తే భవిష్యత్తులో జరుగబోతునట్టుగా ఉంది. చదవండి. అది జరిగింది, జరిగిపోయిందని అపోస్తలుల బోధ ద్వారా మనకు గ్రహ్యమౌతుంది. అదే రీతిలో హోషేయ 6:2 యషువ మెస్సీయ పునరుత్థానం గూర్చినది. అది జరిగినది, జరిగిపోయినది. భవిష్యత్తులో జరగబోతున్నట్టుంది. అదే రీతిగా మలాకీ 3:1, మీకా 3:2 మొ॥గునవి మెస్సీయలో నెరవేరినవి. అపోస్తలులు వ్రాసిన పుస్తకములు (27) నమ్మని మూర్ఖులకు ఈ విషయములు ఏమి తెలుస్తాయి? అందుకే వీరు వంకర వ్యాఖ్యానములు చేస్తున్నారు. జరిగిపోయినవాటిని జరుగవలసి ఉన్నవని; జరుగుతున్నవాటిని గూర్చి మాట్లాడకుండా; జరుగబోవు వాటిని నమ్మకుండా యూదులు నాటకాలు ఆడుతున్నారు. వాళ్లనాటకాలే ఈనాడు మనమధ్య కొందరు ఆడుతున్నారు గనుక, ఏది జరిగింది, ఇప్పుడు ఏమి జరుగుతుంది, రేపు ఏమి జరుగుతుంది? అనునది మనము చాలా జాగ్రత్తగా పరిశీలించి తెల్సుకోవలసి ఉంది.

- యోసేపు ద్విభాషియై సహోదరుల మోసమును గ్రహించాడు.
- సోలొమోను జ్ఞానియై డూప్లికేట్ తల్లిని పసిగట్టాడు.
- దావీదు ఆత్మజ్ఞానంతో నటించు తెకోవ స్త్రీని గ్రహించాడు.
- కండ్లుకానరాని అహీయా ప్రవక్త యరోబాము భార్యను గుర్తించాడు.

అదేవిధంగా మీరు కూడా పరిశుద్ధాత్మ జ్ఞానంతో పసిగట్టండి. వాక్యాన్ని పరిశీలించండి. దొంగబోధకులను అరికట్టండి.

యషువ మెస్సీయ కాదు అని బోధించువాడు అబద్ధబోధకుడని (యోహాను 2:22) ఖండితంగా చెప్తుంది. మొదటి శతాబ్దంలో అది అపోస్తలులు, యూదుల వాదమును బహిరంగముగాను గట్టిగాను ఖండించారు. అ॥కార్య 9:22,18:25, యషువ మెస్సీయ యూదులను చాలా నిశితంగా ఖండించెడివాడు, వారి అబద్ధములను, నటనను, శోధనను, యుక్తి-కుయుక్తులను ఖండించి బుద్ధి చెప్పి పంపించెడివాడు. లేఖనములెరుగని యూదులను యషువ చాలాసార్లు గద్దించాడు. అనేకమైన కుయుక్తి ప్రశ్నలు తయారుచేసుకుని, వంకర వ్యాఖ్యానములు చేస్తూ యషువ వద్దకు వచ్చెడివారు. ఆయన వారి దుర్బోధలు ఎరిగి సమాధానం చెప్పి పంపెడివాడు. కొన్నిసార్లు పోయి నేర్చుకోండి అని, చెప్పను పొమ్మని కూడా అన్నాడు. మత్తయి 21:27, మార్కు 11:33 యషువ మనుష్యుల అంతర్యములను ఎరిగినాడు (యోహాను 2:24,25) వారి బుద్ధులను కనిపెట్టెడివాడు.

యూదులంటే ఎలోహీం బిడ్డలు, ఎంతో గొప్పవారని నేను కూడా అనుకునేవాడ్ని, కాని పాతనిబంధన గ్రంథంలోనే (ఆదికాండం – మలాకీ) యావె చాలా హీనమైన వారినిగా వ్రాయించాడు. అవే పనికిమాలిన లక్షణములు క్రొత్తనిబంధనలో కూడా రికార్డు చేయబడినవి చూడండి;

యషువ యూదుల తలంపులు గ్రహించి.......................................................మత్తయి 9:4
యషువ యూదల తలంపులు నెరిగి...........................................................మత్తయి 12:25
యషువ యూదుల శోధనను ఎరిగి .............................................................మత్తయి 16:1
యషువ యూదుల శోధన నెరిగి................................................................. మత్తయి 19:3
యషువ యూదుల ప్రశ్నలు ఎరిగి..............................................................మత్తయి 21:24
యషువ యూదుల చిక్కు ప్రశ్నలు ఎరిగి....................................................... మత్తయి 22:15,16
యషువ యూదుల చెడుతనమెరిగి...............................................................మత్తయి 22:18
యషువ యూదుల వేషధారణ ఎరిగి.............................................................మత్తయి 22:18
యషువ యూదుల శోధన ఎరిగి....................................................................మత్తయి 22:35
యషువ యూదుల హృదయాలోచనలు గ్రహించి................................................ మార్కు 2:8
యషువ యూదుల మాటలు విని ...................................................................మార్కు 2:17
యషువ యూదుల నెరము మోపవలననే తలంపులు గ్రహించి............................ మార్కు 3:2
యషువ యూదుల హృదయ కాఠిన్యము గ్రహించి.............................................మార్కు 3:5
యషువ యూదుల తప్పుడు ప్రచారమును గ్రహించి...........................................మార్కు 3:22,23
యషువ యూదుల వేషధారణను గ్రహించి .......................................................మార్కు 7:7
యషువ యూదుల శోధన ప్రశ్నలను ఎరిగి ...................................................... మార్కు 10:2
యషువ యూదుల మాటలలో చిక్కుపర్చాలనెడి ఆలోచనలు ఎరిగి......................... మార్కు 12:13
యషువ యూదుల వారి వేషధారణ నెరిగి ......................................................మార్కు 12:15
యషువ యూదుల వారి శోధన ప్రశ్నలు ఎరిగి................................................. మార్కు 12:15
యషువ యూదుల లేఖనములెరుగని స్థితిని గ్రహించి........................................ మార్కు 12:24
యషువ యూదుల యావె శక్తిని ఎరుగని స్థితిని గ్రహించి.................................. మార్కు 12:24
యషువ యూదుల ఆలోచనలు ఎరిగి ............................................................లూకా 5:22
యషువ యూదుల సణుగులు విని ..............................................................లూకా 5:30,31
యషువ యూదుల నేరముమోపవలెననే ఆలోచన ఎరిగి.......................................లూకా 6:7,8
యషువ యూదుల మనసులో అనుకున్నవాటిని ఎరిగి.........................................లూకా 7:39,40
యషువ యూదుల శోధన ప్రశ్నలు ఎరిగి.......................................................లూకా 10:25-27
యషువ యూదుల అభ్యంతరము ఎరిగి...........................................................లూకా 11:37-39
యషువ యూదుల నేరము మోపుట ఎరిగి....................................................... లూకా 11:45,46
యషువ యూదుల తప్పులు పట్టాలనే ఆలోచన ఎరిగి.......................................లూకా 11:54
యషువ యూదుల వేషధారణ ఎరిగి............................................................. లూకా 13:14-17

ఇలా నీచమైన ఆలోచనలతో యషువ వద్దకు వీరు వచ్చి చీవాట్లు తినేవారు. ఎంతసేపూ గుంటనక్క ఆలోచనలే గాని మంచి ఆలోచనలు వారి హృదయాలలో గాని, వారి ప్రవర్తనలో గాని, కనిపించెడివి కావు.యషువను మెస్సీయగా నమ్మని యూదులలోనే ఇన్ని దుష్ట గుణాలు ఉంటే, యూదులు కాకుండానే యూదుల్లా వేషం వేసిన అన్యులు (ప్రకటన 2:9) ఇంకెన్ని నీచమైన గుణ లక్షణములు కలిగి ఉంటారో మనం ఆలోచించవలసి ఉంది. గనుక యషువ మెస్సీయ కాదు అని బోధించువారి నెవరినైనా చాలా జాగ్రత్తగా కనిపెట్టి తగిన గుణపాఠం వాక్యం ద్వారా చెప్పవలసి ఉంది. **యషువ వద్దకు వారు వచ్చినప్పుడు యషువ వారి హృదయాంతరంగంలో ఏముందో ముందే గ్రహించెడివాడు.** అటులనే మనం కూడా పరిశుద్ధాత్మశక్తితో వారి యుక్తులను – కుయుక్తులను పసిగట్టవలసి ఉంది.

క్రిందటి నెలలో ఒక వ్యక్తి నా వద్దకు వచ్చాడు. అతడు **యషువ మెస్సీయ కాదు** అని బోధించుచున్నవాడు. అయితే అతను ఏమీ ఎరుగనివానిలా, ఏదో తెల్సుకోవాలి అన్నట్లుగా మా వద్దకు వచ్చి దొరికిపోయాడు. తీరా మేము ఆరా తీయగా అతడు తను ఎవరో ఒప్పుకోవలసిన పరిస్థితి వచ్చి ఆఖరికి ఒప్పుకున్నాడు. అప్పుడు మేము పొమ్మని చెప్పాము. పోయి చెడు ప్రచారం మొదలెట్టాడు. ఇంటికెళ్ళితే పొమ్మన్నాడు అంటూ ప్రచారం చేసుకుంటున్నాడు గాని ఎందుకు పొమ్మన్నామో అది మాత్రం చెప్పడు. అన్ని వంకర వ్యాఖ్యానాలు చేస్తాడు. వాక్యానికి తప్పుడు అర్థాలు చెప్తూ ఉంటాడు. పనికిమాలిన సవాళ్ళు విసురుతూ ఉంటాడు. ఏదో పెద్ద గొప్ప సువార్తికుడిగా ఫీల్ అయ్యిపోతూ ఉంటాడు. కాని తోరా ప్రకారం ఇతడు అసలు సువార్తకే పనికిరాడు. చదవండి (లేవీ 21:16-21). ఈ లక్షణం కలిగిన వాడు ఎలా సువార్తికుడు అవుతాడో తోరా చదివేవారే చెప్పాలి. గనుక తోరా గూర్చి బోధించేవారి విషయంలో ఈ క్యారెక్టర్స్ ఉంటే వారు అసలు పరమతండ్రిచే ఎన్నుకొనబడినవారు కారు, అవ్వరు. కుంటివాడు, గ్రుడ్డివాడు సువార్తికుడు కాడు.

ఇంకొక వ్యక్తి : లేఖనములంటే ఆదికాండం నుండి మలాకీ గ్రంథం వరకేనంటూ, వాటిని ఋజువు చేసుకోవడానికి క్రొత్త నిబంధన రిఫరెన్సులు వాడతాడు. ఉదా:- అ॥కార్య 17:11, కాని ఇక్కడ ఈ వ్యక్తి అర్థం చేసుకోవలసిన విషయం ఒకటి ఉంది. అపోస్తలుడైన పౌలు లేఖనములను ఎత్తి చూపుతూ "యషువయే మెస్సీయ" అని బోధించాడు. అ॥కార్య 17:3, 18:5, కాని నేడు మన మధ్య ఉన్నవారు యషువ మెస్సీయ కాదు అనడానికి

లేఖనములను అపార్థము చేయుచూ, వాటికి వక్ర భాష్యము పలుకుచున్నారు. ఇది విశ్వాసులు గ్రహించాలి.

అపోస్తలుడైన పౌలు, యషువ, మెస్సీయ, అపోస్తలులు మొ॥గు వారంతా ఆదికాండం నుండి మలాకీ వరకూ గల పుస్తకాలలో వ్రాయబడిన మెస్సీయను గూర్చిన లేఖనములు – ప్రవచనములు బోధించారు.

1. యెషయా 53వ అధ్యాయంలోని లేఖనము ద్వారా ఫిలిప్పు నపుంసకునికి (అధికారికి) eunuch <cariyc> యషువను గూర్చి సువార్త చేస్తే, యషువ మెస్సీయ కాదు అనే వారు యెషయా 53వ అధ్యాయం ఇశ్రాయేలు దేశం కోసం అని వంకర వ్యాఖ్యానం చేస్తున్నారు. అ॥కార్య 8:32-35. గ్రహించండి వారి మోసం.

2. యెషయా 7:14 యషువను గూర్చి అని మత్తయి (మత్తయి 1:220 చెప్తుంటే, యషువ మెస్సీయ కాదు అనే వారు దీనికి వంకర వ్యాఖ్యానం అల్లుతున్నారు. ఇలా అనేకమైన లేఖనములకు – ప్రవచనములకు తప్పుడు అర్థములు తీయుచూ వంకర భావములు చెపుతూ అమాయక విశ్వాసలును మోసం చేస్తున్నారు.

ఎన్నో శ్రమలు పడి, ఎన్నోసార్లు పరిశుద్ధ గ్రంథం చదివి ఆదికాండం నుండి మలాకీ వరకూ గల పుస్తకములలో మెస్సీయను గూర్చిన ప్రవచనములు వెతికి లిస్ట్‌గా తయారుచేసి విశ్వాసులకు క్రైస్తవ మిషనరీలు అందిస్తుంటే వాటికి తప్పుడు అర్థాలు చెపుతున్నారు మెస్సీయను నమ్మని యూదులు. అపోస్తలుల కాలంలోనూ, మెస్సీయ కాలంలోనూ కూడా నీచంగా ప్రవర్తిస్తూ ప్రతీదానికి అడ్డం చెప్పేవారు. యోహాను 8:33, అ॥కార్య 13:45, యూదులు సోదెగాళ్ళై కల్పనా కథలు, మితములేని వంశావళులు, మొ॥వి వెంబడించేవారు. అపోస్తలుల బోధకు చాలా వ్యతిరేకమైన రీతిలో ఈ నీచ యూదులు ప్రవర్తించారు. తీతు 1:10-16, 1థెస్స 2:14-16 అందువలనే యూదులు యావె ఉగ్రతకు గురి అయ్యారు, అవుతున్నారు, అవుతారు కూడా.

- యషువ ప్రవక్త అని ఒక ప్రక్క ఒప్పుకుంటూ యషువ పై నిందలు ప్రకటించుట సాతాను పని కాదంటారా?
- యషువను చాలా నీచంగా మాట్లాడుట అసలు మనిషి అన్నవాడికి ఎవడికైనా తగునా?
- యషువ అంటే యావె రక్షకుడు అని ఒప్పుకుంటూ యావె వేరు యషువ వేరు బోధించుట దయ్యపు బోధ కాదా? ఆలోచించండి.

యషువకు – ఆదాముకు, యషువకు – యోసేపుకు, యషువకు – హేబేలుకు, యషువకు– మోషేకు, యషువకు– దావీదుకు, యషువకు – మెల్కిసెదెకుకు, మొ॥గు వారి జీవితంలో జరిగిన సంఘటనలు యషువ జీవితంలో జరగడానికి సాదృశ్యంగా వ్రాయబడిన వాక్యములు ఉన్నాయి. వాటిని లేఖనములలో పరిశీలిస్తే అవి వారి జీవితములో జరిగినవి + యషువ జీవితంలోను జరుగనున్నవి, జరిగినవి. ఈ మోసగాళ్ళైతే వాటిని కేవలం వారి జీవితాలలో జరిగిన వాటికే ముడిపెడుతూ యషువ జీవితంలో జరగలేదని, అవి యషువకు సంబంధించినవి కావని ఋజువు చేయడానికి చాలా ప్రయత్నిస్తుంటారు. ఈ విషయములు (ఈ మోసం) వాక్యమెరిగిన వారు మాత్రం గ్రహిస్తారు గాని వాక్య జ్ఞానం లేనివారు మోసపోతూ ఉంటారు.

ఉదా:-కీర్తనలు 2వ అధ్యాయం దావీదు జీవితంలోనూ జరిగి ఉండవచ్చు. కాని ఇది యషువ జీవితానికి సంబంధించిన ప్రవచనమై ఉంది. అ॥కార్య 4:24-31., మార్కు 3:6, అ॥కార్య 13:33, హెబ్రీ 1:5, 5:5, కుమారుడు అనేసరికి, ఎలోహీంకి కుమారుడు ఉండుట అసంభవము అని ఈ మూర్ఖుల వాదన. సరే! తోరాలోని ఈ వాక్యమును పరిశీలించండి. ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను ఆయన భుజము మీద రాజ్య భారముండును. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన ఎలోహీం నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును. యెషయా 9:6, ఈ వాక్యం హెబ్రీలో చూద్దామా! Isa 9:6 for unto us a child <yeled> is born <yalad>, unto us <u>a son <ben></u> is given <nathan>: and the government <misrah> shall be upon his shoulder <sh@kem>:and his name <shem>shall be called <qara’> Wonderful <pele’>, Counsellor <ya`ats>, The mighty <gibbowr>God <‘el>, The everlasting <`ad> Father <‘ab>, The Prince <sar> of Peace <shalowm>.

హెబ్రీలో బెన్ అంటే కుమారుడు అని అర్థం. ఈ బెన్ (కుమారుడు) ఎవరు? బెన్ (కుమారుడు) అంటే ఒక్క ఇశ్రాయేలు జనాంగమేనా? యెషయా 9:6లోని ఈ బెన్ (కుమారుడు) ఎవరు? ఇశ్రాయేలు జనాంగాన్ని ఒక్కర్నే బెన్ (కుమారుడు) అని పిలిచాడా? మరి ఈ బెన్ (కుమారుడు) ఎవరు? గనుక ఈ సోదెగాళ్ళ సోదె వ్యాఖ్యానాలు నమ్మి మోసపోకండి. ఇలాంటివి చాలా ఉన్నాయి. వచ్చే సీరియల్స్‌లో చూడండి.

సున్నతి నిత్య నిబంధన అంటూ సోదె చెప్తూ ఉంటారు. అసలు నిత్య నిబంధనలు ఎన్ని ఉన్నవో ఈ అబద్ధ బోధకులను అడగండి. నిత్యము ఉండవలసిన నిబంధనలు అష్షూరు చెరకు, బబులోను చెరకు వెళ్ళినపుడు ఏమైనవో అడగండి. (నిత్య నిబంధనల సంగతి వచ్చే సీరియల్స్‌లో చూద్దాం !)

క్రైస్తవ మిషనరీలు ఎంతో కష్టపడి చెప్పిన ప్రవచనాలకు తప్పుడు అర్థములు, వంకర వ్యాఖ్యానములు వీరు చేస్తున్నారే గాని స్వతాహాగా వీరు ఎవ్వరూ ఇంతవరకు మెస్సీయకు సంబంధించిన ప్రవచనములు ఇన్ని ఉన్నవని ఒక లిస్ట్ ఇవ్వలేదు. గనుక ముందు ఆదికాండం నుండి మలాకీ వరకు గల మెస్సీయకు సంబంధించిన ప్రవచనముల లిస్ట్ యివ్వమనండి. వీళ్ళ అసలు రంగు బయటపడిపోతుంది.

అమాయక విశ్వాసులు దగ్గర హెబ్రీ పాండిత్యం అంటూ వారిని మోసగించుచున్న ఈ మోసగాళ్ళు హెబ్రీలో చూపించుచున్న వాటికి సమాధానం చెప్పక మౌనం వహించడానికి గల కారణం ఏమిటి? యెషయా 7:14 అల్మా (పెండ్లైన యువతి) అన్నారు. కాదని ఋజువు చేసాం, రంగు మార్చి బెతులా అన్నారు. దానికి మేము సమాధానం వ్రాసాము. దెబ్బతో చేతులు ఎత్తేసి డిబేట్ అంటున్నారంటే; ఉట్టికి ఎగరలేనివాడు స్వర్గానికి ఎగిరాడన్నట్లు ఉంది. ఒకాయన పస్కా తర్వాత మాట్లాడదాం అన్నాడు. తర్వాత మరలా పెంతెకోస్తు తర్వాత మాట్లాడదాం అన్నాడు. ఇప్పుడు మొత్తానికి సెల్ ఆపుకుని కూర్చున్నాడు. ప్రవచనాలు కావాలి అని అడిగితే పంపించాను. అందుకొని వాటి విషయమే మాట్లాడటం లేదు. ఇంతవరకూ అడిగిన ప్రశ్నకు అతను సమాధానం ఇవ్వక మాట మారుస్తూ వస్తున్నాడు. డిబేట్ అంటే భయమా? అని అడిగాడు. రమ్మను, లేదా మీరు వాళ్ళని తీసుకు రండి అని చెప్పాను. తీసుకొస్తాను, తీసుకొస్తాను అంటూనే ఉన్నాడు. ఇంతవరకూ తీసుకు రాలేదు. ఇకముందు కూడా తీసుకురాడు? ఆధారం లేకుండా ఏదీ నమ్మవద్దని చెప్పాను. నిజమే, నిజమే అంటాడు. ప్రతిదానికీ ప్రూఫ్ అడగమని చెప్పాను. అడుగుతాను, అడుగుతాను అంటాడు, అడగడు, అడగలేదు. నా దగ్గర నుండి మెటీరియల్ మాత్రం తీసుకుంటాడు. వాళ్ళ దగ్గర నుండి ఒక్క కాగితం ముక్క ప్రూఫ్‌కూడా నాకు పంపలేదు. యెషయా 53:10 హెబ్రీ ప్రూఫ్ ఇవ్వమని అడిగాను. ఇవ్వలేకపోయాడు. మానవ రక్తం ద్వారా పాపం ఎలా పోతుంది? అని అడిగాడు. మేకల యొక్కయు, కోడెల యొక్కయు రక్తం ద్వారా ఇశ్రాయేలీయుల పాపం ఎలా పోతుందో చెప్పమంటే: నాకు తెలియదు అన్నాడు. నీకు ఎవరు బోధిస్తున్నారో వాళ్ళని అడిగి చెప్పమన్నాను. చెప్తాను అన్నాడు ఇంతవరకూ సమాధానం లేదు. ఎప్పుడూ నాకు అబద్ధములు చెప్పని వ్యక్తి, వీళ్ళ సహవాసంతో అబద్ధాలు ఆడటం నేర్చాడు. దీనిని బట్టి అర్థం అవ్వడం లేదా వీళ్ళు పరిశుద్ధాత్మతో నడిపించడం లేదని? మోసకరమైన ఈ ఆత్మల ద్వారా మోసపోతూ రక్షణను పోగొట్టుకొని అగ్ని గుండానికి సిద్ధమవుతున్నారు. వీళ్ళ దొంగబోధ (యషువ మెస్సీయ కాదు అనునది) మా దగ్గర పని చెయ్యడం లేదు. ధైర్యంగా దేనికీ వాక్య ప్రకారం

సమాధానం చెప్పలేక చెడు ప్రచారం చేస్తున్నారు.

క్రొత్త నిబంధన గ్రంథమును అనగా 27 పుస్తకములను రోమన్ కథోలిక్కులు వ్రాసేసారని అబద్ధములు చెపుతారు. అపోస్తలులు వ్రాసిన లేఖనములను రోమన్ కేథలిక్కులు ఇష్టం వచ్చినట్లు వ్రాసేసారని, అదంతా కల్పిత సోదె అని చెప్పే ఈ మోసకరమైన గుంపు కన్నా నీచమైనది ఈ లోకంలో ఏమైనా ఉందంటారా? పాత నిబంధన అంతా యావె వాక్కు అట, క్రొత్త నిబంధన సోదె అట. విన్నారా! ఈ నీచమైన మాటలు. పాత నిబంధన అంతటిలో యావె వాక్కు ఇదే అనుమాటలు తప్ప, మిగతావన్నీ తీసేస్తే అది ఏమవుతుంది అని అడిగితే నోరు ఎత్తడంలేదు. క్రొత్త నిబంధన కల్పిత సోదె అని చెప్పే ఈ సోదెగాళ్ళు క్రొత్తనిబంధనలో రిఫరెన్సులు ఎందుకు వ్రాస్తున్నారు? ఎందుకు రిఫర్ చేస్తున్నారు. గనుక వీళ్ళంత మాయగాళ్ళు, మోసగాళ్ళు ప్రపంచంలో ఎక్కడా ఉండరు. చెడిపోయిన, రక్షణను పోగొట్టుకొనిన వీరి విషయమై యషువ మెస్సీయ నామమును ధరించినవారు చాలా జాగ్రత్త వహించాలి.

మా ఇంటికి వచ్చిన ఆ వ్యక్తి ఒక ప్రదేశంలో ప్రార్థన చేసి యషువ నామమున అడుగుచున్నాను అన్నాడు. ఇదే విషయం నేను అడిగితే, అవును యషువ అంటే య అంటే యావె, షువ అంటే రక్షకుడు యషువ అంటే యావె రక్షకుడు అన్నాడు. కాని నీవు అనుకున్న ఆ యషువ కాదు అన్నాడు. చూసారా! ఎంత మోళీ మాటో అది. వాస్తవానికి యషువ మెస్సీయ నామం వాళ్ళ దగ్గరకు వెళ్ళినపుడు అలా అంటాడు. పాపం ! వాళ్ళేమో యషువ అంటున్నాడు కదా అనుకొని మోసపోతారు. అలా మోసం చేయడానికే యిలాంటి ద్వంద ప్రయోగాలు చేస్తుంటారు. దీన్ని అందరూ కనిపెట్టలేరు. పరిశుద్ధాత్మశక్తి గలవారు మాత్రమే కనిపెడతారు. బైబిలు (39+27=66 పుస్తకములు) పరిశుద్ధాత్మ ప్రేరేపణతో వ్రాయబడినవి. 39 పుస్తకములే లేఖనములు 27పుస్తకములు కాదు అని ఎవరు బోధించినా అది సాతాను బోధ మాత్రమే. 39 పుస్తకాలలో అర్థం కాని విషయములను పరిశుద్ధాత్మ ప్రేరేపణ ద్వారా అపోస్తలులు వ్రాసారు. 27 పుస్తకాలు 39 పుస్తకాలకు తాళపుచెవి. లేఖనములు సరిగా ఎరుగని యూదులు ఏఏ లేఖనము ఎప్పుడెప్పుడు, ఎక్కడెక్కడ నెరవేరిందో, నెరవేరుతుందో, నెరవేరబోతుందో గ్రహించుకోలేని అంధకారస్థితిలో ఉన్నారు. వారి గ్రహింపు కొరకే 27 పుస్తకములు వ్రాయబడినవి. మెస్సీయ పుట్టేసరికి యూదుల బోధకులందరూ పూర్తి సాతాను అధికారం క్రింద  ఉన్నారు. అందుకే వారు మెస్సీయను కనుగొనలేకపోయారు. ఎవరైనా కరెక్టుగా మాట్లాడుతూ ఉంటే వాళ్ళను రకరకాలుగా జమకట్టేవారు (యోహాను 7:45-49) వారి సమాజ మందిరాల్లోనుండి వెలివేసేవారు (యోహాను 9:22, 12:42). యావె ఆలయంతో వ్యాపారం చేయడం, డబ్బులిచ్చి అబద్దాలు ప్రచారం చేయడం మొ॥గు నీచమైన పనులు చేసేవారు ఆనాటి లేఖనములెరుగని యూదులు, యూదయ జనాంగం. నేడు మన మధ్య ఉన్న వీళ్ళ స్థితి కూడా అదే:

ఇంటర్‌నెట్‌లో ఒక యూదుడు యెషయా 7:14 కన్యక గర్భం ధరించడం విగ్రహసంబంధమైన విశ్వాసం అన్నాడు. మంచిది - అలాగైతే ఒక మనిషి తిమింగళం కడుపులోని వెళ్ళిపోయి 72 గంటలు ఉండి మరలా బయటకు రావడం? 90 సం॥రాల శారా గర్భం ధరించడం, గాడిద మానవ స్వరంతో మాట్లాడటం, దుప్పటి దెబ్బతో నది పాయలవ్వడం, చిన్నబుడ్డిలో నూనె ఎన్నో పాత్రలలో నిండడం, రోజురోజుకి పిండి రావడం మొ॥గు తోరాలో వ్రాయబడిన అద్భుతాలన్నీ విగ్రహ సంబంధమైనవని ఎవరైనా అంటే నీ సమాధానమేమిటని అడిగితే ......రిప్లై లేదు. ఈ తప్పుడు బోధను బోధించే మోసగాళ్ళకు తిరిగి అడిగే వారులేక పిచ్చి పిచ్చి వ్యాఖ్యానములు చేస్తున్నారు. గనుక వాళ్ళ అబద్ధాలు నమ్మి మోసపోకండి.

ఈ అబద్ధ బోధకుల మోసమును గుర్తించడానికి మేము వారి కొరకే ప్రత్యేకంగా ఒక వెబ్‌సైట్‌ను పెట్టాము. www.yahshuaismessiah.hd1.in దానిలో 50కి పైగా వ్యాసములు ఉంచాము. వాటిని జాగ్రత్తగా చదివి ఈ మోసగాళ్ళ బారి నుండి బయటపడండి. మీకేమైనా అనుమానములు, సందేహములు ప్రశ్నలు ఉంటే మాకు పంపండి. వాటికి సమాధానం కూడా వెబ్‌సైట్లో పొందుపరుస్తాము. అందరికీ షలోం.

అదోనై ఇహాద్ అంటే దేవుడు ఒక్కడే అని అర్థం. ఈ నిజం దయ్యాలకు కూడా తెలుసు (యాకోబు 2:19) ప్రపంచంలో మతగ్రంథాలు చదివేవారు కాకుండా, ఎవరిని అడిగినా దేవుడు ఒక్కడనే ఒప్పుకుంటారు. ఆఖరికి క్రైస్తవులు కూడా దేవుడు త్రిత్వమై ఉన్నాడని అంటూనే ఒక్కడే అంటారు. గనుక దేవుడు ఒక్కడే అని బోధించుట సర్వసాధారణమైన బోధ. అదేదో గొప్ప సత్యమైన బోధ అని, అది ఎవరికీ తెలియదు అని అనుకోవడం కేవలం భ్రమ మాత్రమే. క్రిందటి సీరియల్స్‌లో యావె - యషువ ఒక్కడే అని చూపించుట కూడా జరిగినది.

